ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY 5 వరంగల్

మంగళవారం 11 నవంబరు 2025

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి



- అన్ని కొనుగోలు కేంద్రాలు తెరిచేలా చర్యలు
- 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

6


ముక్కోటి గొంతుకలు శోకతప్తం



జిల్లా కోర్టులో అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

పాటతో పోటెత్తి, ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన అందెశ్రీ అస్తమయం

- ఆకస్మిక మరణంతో విషాదంలో తెలంగాణ సాహిత్య లోకం
- పూర్వ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మద్దూరులో జన్మించిన అందెశ్రీ
- తెలంగాణ ఉద్యమంలో ఓరుగల్లుతో మమేకం
- 'ధూం..ధాం..' సభల్లో తనదైన ముద్ర
- గౌరవ డాక్టరేట్‌తో సత్కరించిన కేయూ
- సంతాపం తెలిపిన భిన్నరంగాల ప్రముఖులు



హనుమకొండ/హనుమకొండ కల్చరల్, నవంబర్ 10 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సాహిత్య శిఖరం అందెశ్రీ అనంత తీరాలకు తరలివెళ్లడంతో ఓరుగల్లులో విషాదం నెలకొంది. 'జయ జయహే తెలంగాణ.. జననీ జనకేతనం' అంటూ తెలంగాణను వేనోళ్ల పొగిడిన ప్రజా వాగ్గేయకారుడు కన్నుమూయడంతో అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. రచయితగా, కళాకారుడుగా చెరగని ముద్రవేసిన అందెశ్రీ ఆకస్మిక మరణంతో సాహితీ ప్రపంచం ఒక్కసారి దిగ్భ్రాంతికి లోనైంది. అందెశ్రీ హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతిచెందారు. ఆయనకు ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. అందెశ్రీ అనేది కలంపేరు. ఆయన అసలు పేరు అందె ఎల్లయ్య. 1961 జూలై 18న జన్మించారు. అందెశ్రీకి వరంగల్‌తో విడదీయరాని అనుబంధం ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా) నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఉమ్మడి జిల్లాలో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అందెశ్రీ తన మాటలు, పాటలతో జనాన్ని ఎంతగానో కదిలించారు. సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని, రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పారు. 'ధూం ధాం' కార్యక్రమ రూపశిల్పిగా తెలంగాణలోని 10 జిల్లాల్లోని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' పాట ప్రభంజనం సృష్టించింది. పల్లె నీకు వందనాలమ్మో, మాయమై పోతున్నడమ్మో మనిషన్న వాడు, గలగల గజ్జెల బండి, కొమ్మ చెక్కితే బొమ్మరా, జన జాతరలో మన గీతం, యెల్లిపోతున్నావా తల్లి... అందెశ్రీ రాసిన (మిగతా 7వ పేజీలో)

పరేషాన్‌లో పంచాయతీలు

- నిధులు లేక నిర్వీర్యం...రెండేళ్ల నుంచి రాని గ్రాంట్లు
- పాలకవర్గాలు లేనందున నిధులు ఇవ్వని కేంద్రం
- స్టేట్ ఫైనాన్స్ కమిషనూ మొండి చేయి
- జనరల్ ఫండ్స్ వినియోగానికి అడ్డంకులు
- చెక్కులు పాస్‌కాక పంచాయతీ కార్యదర్శుల అవస్థలు
- పంచాయతీ ఎన్నికలపై కొనసాగుతున్న అనిశ్చితి
- గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులు



హనుమకొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలు నిధుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా పంచాయతీలకు ఇవ్వడం లేదు. పంచాయతీలకు సకాలంలో ఎన్నికలు జరగక పాలకవర్గాలు లేక పోవడంతో కేంద్ర ప్రభుత్వం కూడా నిధులకు బ్రేక్ వేసింది. పంచాయతీలకు ప్రధాన ఆర్థిక వనరు అయిన పన్నులు కూడా వసూలు కాక ఆదాయం కూడా సమకూరడం లేదు. పంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడంతో పంచాయతీల పరిధిలోని పరిశ్రమలు, గనులు, ఇతర ప్రైవేటు, కార్పొరేట్ సెక్టార్ సంస్థల నుంచిరాయల్టీ రూపంలో రావలసిన డబ్బులు సైతం జమ కావడం లేదు. పాలకవర్గాలు లేక, అడిగేవారు లేక, పట్టించుకునేవారు అంతకన్నా లేక పంచాయతీలు దిక్కులేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. దీనావస్థను ఎదుర్కొంటున్నాయి.

ఉమ్మడి జిల్లాలో 75 మండలాలు, 1708 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 11 మండలాలు, 317, హనుమకొండ జిల్లాలో 12మండలాలు 210 గ్రామ పంచాయతీలు, జనగామ జిల్లాలో 12 మండలాలు, 280 గ్రామ పంచాయతీలు, మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలు 482 గ్రామ పంచాయతీలు, ములుగు జిల్లాలో 10 మండలాలు, 171గ్రామ పంచాయతీలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాలు 248 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీలు పరిధిలో 28 లక్షల జనాబా ఉంది.

పేరుకుపోతున్న సమస్యలు

పంచాయతీల భారమంతా కార్యదర్శులపైనే పడుతుంది. నిధులు లేకపోవడంతో వారు కూడా పంచాయతీల నిర్వహణ తమ వల్లకాదని చేతులెత్తేస్తున్నారు. ఇంతకాలం చిన్న చిన్న ఖర్చులకు జేబుల్లో నుంచి వెచ్చించిన పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి తిప్పలు పడుతున్నామని వాపోతున్నారు. ఫలితంగా గ్రామ పంచాయతీల్లో సమస్యలు కుప్పలు, తెప్పలుగా పేరుకుపోతున్నాయి. గ్రామాల్లో వీధి దీపాలు వెలగకపోయినా, బోరు పనిచేయకపోయినా, ట్రాక్టర్ల డీజిల్ లేకపోయినా వాటి ఫలితం ప్రజలు అనుభవించక తప్పని పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయి. ఇంత కాలం కార్యదర్శులు సొంతంగా వెచ్చించ్చిన ఖర్చులు తిరిగా రాకపోగా, నగదు చెల్లించకుండా సామాగ్రిని ఇచ్చేందుకు షాపుల నిర్వాహకులు నిరాకరిస్తుండడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోతున్నాయి.

ఆర్థిక సంఘ నిధులకు బ్రేక్

గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం లేదు. గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేనందున నిధులు విడుదల చేయలేమంటూ కేంద్రం చేతులెత్తేసింది. సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించి ఉంటే కేంద్రం నిధులు సక్రమంగా విడుదలై ఉండేవి. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి దాదాపు రెండేళ్ల గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేకపోయింది. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తేనే 15వ ఆర్థిక సంఘం ద్వారా నిధులను విడుదల చేస్తామని కేంద్రం లంకె పెట్టడంతో ఆ నిధులపై ఆశలు వదులుకోవాల్సి వచ్చింది, మరో వైపు రాష్ట్ర ప్రభుత్వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ (ఎస్ఎఫ్‌సి) కింద నిధులను విడుదల చేయలేకపోవడంతో గ్రామాల్లో నిధుల కొరత తీవ్ర రూపం దాల్చింది. సొంతంగా గ్రామపంచాయతీలు జమ చేసుకున్న ఫండ్‌ను కూడా (మిగతా 6వ పేజీలో)

విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునిల్



అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టీఎస్ఎఫ్ నాయకులు

వడ్డెపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సునిల్ మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడంతో విద్యా వ్యవస్థ కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన ప్రదర్శనలో టీఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు నాగారం మణితేజ, నాయకులు వంశీ, అనిల్, మణిదీప్, వినయ్, అఖిల్, అబి, భరత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

WANTED

We are Hiring

★ Lab Assitants (Male Only)

★ Wardens (M/F)

Contact : 7799116483

Email : director.tpce@gmail.Com

TALLA PADMAVATHI COLLEGE OF ENGINEERING, AUTONOMOUS

SOMIDI , KAZPET, HANUMAKONDA DIST.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.

నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కాని వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం. తేది: 25-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం.1-8-588,3 వఅంతస్తు,వైష్ణవి హీరో హరాండా షోరూమ్ పైన, నక్కలగుట్ట, హన్మకొండ-506001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
CDPRKPJ2505030007	MULUKOJU PRAVEEN	KZIP1PJ2505090008	AJMEERA GANESH	HANDAPJ2505200001	RAVINDER MEKALA
KZIP1PJ2505030005	SHEK SALIMA	CDPRKPJ2502170005	BHAGYALAKSHMI PITTALA	CDPRKPJ2503010021	ORSU SREENU
KZIP1PJ2505050003	KASTHURI KUMAR				

వేలం వేయు తేది: 25-11-2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.2-121,1వ అంతస్తు,పాలకుర్తి రోడ్,జనగాం-506143. తెలంగాణ

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GHNPRPJ2505030006	VENKATESH PITTALA	PLKTYPJ2502140004	GANESH KONDRA	JNGONPJ2505260005	SRIRAM NAYAK KETHAVATH
PLKTYPJ2502070008	NAVEEN VANGALA	PLKTYPJ2505200009	SRINIVAS GUGULOTHU	PLKTYPJ2505290011	KUMARASWAMY GYARA
PLKTYPJ2502120014	MANJULA BADAVATH	PLKTYPJ2505210005	GOPAL GUGULOTHU		
PLKTYPJ2502120015	MANJULA BADAVATH	PLKTYPJ2502280006	EDULA VENKATAMMA		

వేలం వేయు తేది: 25-11-2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి.నం.3-61,మెయిన్‌రోడ్,భూపాలపల్లి,జయశంకర్ భూపాలపల్లి జిల్లా-506169.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
BHPLEPJ2502110011	NOMULA RAGHU	BHPLEPJ2505130012	CHALLURI JALENDAR	BHPLEPJ2502220002	YUGENDER GADE
BHPLEPJ2505120005	BOUTHU THIRUPATHI	BHPLEPJ2502180008	RAKESH PONAGANTI		

వేలం వేయు తేది: 25-11-2025 వేలం వేయు చిరునామా: 6-3-88,బోద్దా మధుసూధన్ రావు హాస్పిటల్ ప్రక్కన, రామమందిర్ రోడ్ దగ్గర ,మహబూబాబాద్-506101.మహబూబాబాద్‌జిల్లా,తెలంగాణ

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MABOBPJ2505150007	BANOTHU JYOTHI	MABOBPJ2505220007	NUNAVATH RAMESH	MABOBPJ2505290003	GUGULOTH BHASKAR

వేలం తేది: 25-11-2025 వేలం చిరునామా:2-23-1,1ST FLOOR, PALLAVI MEDICAL & GENERAL STOERS, MAIN ROAD. MULUGU 506343

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MLUGUPJ2505090007	BATHULA SATISH	MLUGUPJ2502190007	SURAPANENI SAIKUMAR	MLUGUPJ2502220025	AZMEERA SADAR LAL

వేలం తేది: 25-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-1-61 నుండి8-1-65 వరకు, గ్రౌండ్ ఫ్లోర్,జననీ కాంప్లెక్స్,హైదరాబాద్ రోడ్,సిద్దిపేట,సిద్దిపేటజిల్లా .502103

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
CHRILPJ2505020019	MADDIKUNTA KARUNAKAR	CHRILPJ2502060005	PURMA RAMREDDY	CHRILPJ2505260006	RAJU CHIKKUDU
		CHRILPJ2505260005	RAJU CHIKKUDU		

వేలం తేది: 25-11-2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నం. 1-4-249, మొదటి అంతస్తు,కూడా రోడ్,కొత్త బస్టాండ్ దగ్గర,సూర్యపేట,సూర్యపేట జిల్లా -508213 .

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
TRMLGIP2408100002	NANUBOTHU MALLESH	TRMLGPJ2502210005	GODUGU ANJANEYULU	TRMLGPJ2502240003	GURGULA LINGAIAH
TRMLGPJ2502210007	BALAJI SAKROO SAPAVAT	TRMLGPJ2502220004	MUTTINENI VIJAY	TRMLGPJ2505260009	KAMLI BHUKYA

వేలం వేయు తేది: 25-11-2025 వేలం వేయు చిరునామా: 11-25-79 & 80 ,మొదటి అంతస్తు, MG రోడ్,వరంగల్,వరంగల్‌జిల్లా తెలంగాణ

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
WARN2PJ2505060001	SHEELAM SHIVAKRISHNA	WRNPTPJ2505210009	RAMAVARAPU SANJEEVA	WRNPTPJ2505270004	YAKAIAH CHEDUPAKA
WRNPTPJ2505090001	KANJARLA HARIKA	WRNG4PJ2505210001	MUNJALA MADHUSHANKAR	WRNPTPJ2505310003	MOHAMMAD RAZAK
WARN1PJ2505100002	PATNURI VENKATESHWARLU	WARN1PJ2505210002	KODEM RAMESH BABU	WARN1PJ2503010003	SATHYA NARAYANA GAMPA
WRNPTPJ2505150017	MAHAMMAD AKIN PASHA	WRNPTPJ2505230007	CHOPPARI RANJITH	WRNG4PJ2503030002	MATHENA AKHIL
WRNPTPJ2505200012	KANDIKATLA SHARADHA	WRNPTPJ2505240001	MANDAPURI SRINIVAS	WRNPTPJ2505270002	SULTHAN UMESH
				WRNPTPJ2505280003	RAJU KARINGULA

వేలం వేయు తేది: 25-11-2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి.నం.1-8-301,1వ అంతస్తు,TGSRTC బస్‌స్టాండ్ దగ్గర,హనుమకొండ రోడ్, భువనగిరి,యాదాద్రి భువనగిరి జిల్లా

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
ALERPJ2505030011	KONAPURAM NARENDER	ALERPJ2505130003	REGOTI VENKTESH	ALERPJ2505240010	ANGADI ARAVINDH
ALERPJ2502040001	CHIRA KIRAN	ALERPJ2505170009	SHOBA KANDULA	ALERPJ2505270005	SIVAKUMAR GHANPURAM
ALERPJ2505100005	BHASKAR CHUNCHU	ALERPJ2502210004	KALAKUNTLA SWAMY	ALERPJ2505270009	DYAGALA RAJASHEKAR
ALERPJ2505120013	BANDAPALLY ASHWINI	ALERPJ2505220001	ASHOK PARRE		
ALERPJ2505120008	PARSHA RAMULU PITTALA	ALERPJ2505220006	HEMANTH YERRAVELLI		
		ALERPJ2505230004	SRIKANTH CHOPPARI		

వేలం తేది: 25-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-4-1,జోనల్ ఆఫీసు ఎదురుగా,ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం సమీపంలో,గణేష్ నగర్, కరీంనగర్.505001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
HUZRDPJ2505020003	SYED GOREMIYYA	JMKNTPJ2505270002	VENKATESH RAM		

వేలం తేది: 21-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.6-3-88, బొదామధుసూధన్‌రావు హాస్పిటల్ పక్కన,రామమందిర్ రోడ్ దగ్గర,మహబూబాబాద్-506101,తెలంగాణ

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MARPDPJ2502130014	BANDU VEERANNA	MARPDRE2502170015	NETHAVATH VENKATESH	MARPDPJ2502210005	PRASANTH LANJAPALLI
MARPDRE2502150010	ASODHU SAKKULU	MARPDRE2502210007	BHUKYA GANESH	MARPDPJ2505260006	LAKAVATH JYOTHI

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ ఎం సురేష్ కుమార్ ను** సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటి రోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 11.11.2025

స్థలం: వరంగల్

సం/- అధీకృత అధికారి

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ శబరీష్

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ షురూ

- నగరంలో తెల్లవారుజామున ప్రారంభించిన కలెక్టర్
- 20 వరకు ప్రతిరోజూ 800 అభ్యర్థులకు ఫిజికల్ పరీక్షలు

వరంగల్ క్రైం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఆర్మీలో ఉద్యోగాల భర్తీ కోసం హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం తెల్లవారు జామున 2.30 ప్రాంతంలో సైన్యాధికారుల సమక్షంలో జెండా ఊపి ప్రారంభించారు. సైన్యాధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... రాత పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణలోని 33 జిల్లాల అభ్యర్థులకు ఈ నెల 10 నుంచి 22 వరకు ఫిజికల్, మెడికల్ పరీక్షలు నిర్వహించడానికి జేఎన్ స్టేడియంలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

మొదటి రోజు 794 మంది అభ్యర్థులకు గానూ ఆదిలాబాద్, వనపర్తి 624 మంది హాజరయ్యార న్నారు. 11న నిజామాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్ నుంచి 800, 12న కుమరం భీం, ఆసీఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్ నగర్, 794, 13న జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, సూర్యాపేట 786, నవంబర్ 14 జోగులాంబ గద్వాల్, యాదాద్రి భువనగిరి, ములుగు, నారాయణపేట, ఖమ్మం 791, నవంబర్ 16న వికారాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ 793, 17న నిర్మల్, రాజన్న సిరిసిల్ల 800, 18న మంచిర్యాల, పెద్దపల్లి, హైదరాబాద్ 781, 19న సిద్దిపేట, కరీంనగర్, జనగాం, మహబూబాబాద్ 817, 20న జగిత్యాల, నల్గొండ, వరంగల్, హనుమకొండ 800మంది అభ్యర్థులు హాజరువుతున్నారన్నారు.

అన్ని దశలు పూర్తయిన తర్వాత ఫైనల్ మెరిట్ లిస్టు సిద్ధం చేసి విజేతలకు ఈ మెయిల్ ద్వారా సమాచారం అందజేస్తామన్నారు. అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా మొబైల్ టాయిలెట్లు, తాగు నీరు ఏర్పాటుతో పాటు అత్యవసర వైద్య సేవల కోసం 28 మంది వైద్యులు, 108 పారా మెడికల్ సిబ్బంది షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తారన్నారు.



జీడికల్ సీతారాముల కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు



మంగళసూత్రాన్ని చూపుతున్న వేద పండితులు

పులకించిన జీడికల్

- కార్తీకమాస పునర్వసు నక్షత్రాన ఘనంగా సీతారాముల కల్యాణం
- పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే కడియం
- మార్మోగిన రామనామ స్మరణం
- పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తజనం
- భారీ బందోబస్తు ఏర్పాట్లతో ప్రశాంతంగా ముగిసిన ఘట్టం

7

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న వరంగల్ కలెక్టర్ సత్యశారద

- ప్రజావాణి కార్యక్రమంలో
- కలెక్టర్లు సత్య శారద, స్నేహశబరీష్

6

ముగిసిన రాష్ట్రస్థాయి చెస్ టోర్నీ

ప్రథమ విజేత సమర తేజ, ద్వితీయ స్థానంలో రాజు



విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

వరంగల్ స్పోర్ట్స్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ టోర్నీలో కరీంనగర్ జిల్లాకు చెందిన సమర తేజ ప్రథమ స్థానంలో నిలువగా వరంగల్ జిల్లాకు చెందిన టి. రాజు ద్వితీయ స్థానంలో నిలిచాడు. గత రెండు రోజులుగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఓపెన్ టూ ఆల్ చెస్ టోర్నీ సోమవారం ముగిసింది. క్రీడాకారుల మధ్య రెండు రోజులుగా హోరాహోరీగా జరిగిన పోరులో తమ ప్రత్యర్థులపై ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ, మెదడకు మేత పెట్టి విజయం వైపు దూసుకెళ్లారు. ఈ ముగింపు వేడుకలకు చెస్ క్రీడా పోటీల నిర్వహణ కార్యదర్శి, చీఫ్ అర్బిటర్ కన్నా హాజరై మాట్లాడారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఓపెన్ టూ ఆల్ చెస్ టోర్నీలో వివిధ జిల్లాల నుంచి 180 విద్యార్థులు పాల్గొన్నారన్నారు. కాగా ఉత్కంఠ భరితంగా సాగిన పోరులో కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన సమర తేజ ప్రథమ స్థానంలో నిలువగా వరంగల్‌కు చెందిన టి. రాజు ద్వితీయ స్థానం, పెద్దపల్లికి చెందిన విన్సెంట్ తృతీయ స్థానంలో నిలిచారని కన్నా తెలిపారు. ఈ మేరకు విజేతలకు నిర్వాహకులు నగదు బహుమతులను, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బిటర్లు సిహెచ్. శ్రీనివాస్, డి. రియాజ్, టీటీడీ కల్యాణ మండపం మేనేజర్ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

జానకికి మహిళా లెజండరీ పురస్కారం



పురస్కారాన్ని అందజేస్తున్న మాజీ గవర్నర్ దత్తాత్రేయ

వడ్డెపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రజా నాట్య మండలి ద్వారా ప్రజల్ని చైతన్యపర్చిన కళాకారిణి పుట్ట జానకికి మహిళా లెజండరీ పురస్కారానికి హైదరాబాద్‌కు చెందిన శ్రీప్రగతి ఫౌండేషన్ ఎంపిక చేసింది. సోమవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రగతి ఫౌండేషన్ సంస్థ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించింది. హనుమకొండకు చెందిన ప్రముఖ కళాకారిణి పుట్ట జానకికి మహిళా లెజండరీ - 2025 అవార్డుతో పాటు పురస్కారాన్ని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జీసీఎస్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వస్త్ర దుకాణం దగ్ధం

నర్సంపేట టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆదివారం అర్ధ రాత్రి షార్ట్ సర్క్యూట్ సంభవించి ఓ వస్త్ర దుకాణం దగ్ధమైంది. బట్టల షాపు యజమాని రాజు కథ నం ప్రకారం.. పట్టణానికి చెందిన బొప్పతి రాజు జయశ్రీ టాకీస్ సమీపంలో శివరామ క్లాత్ స్టోర్స్ నిర్వహిస్తున్నాడు. రోజూ మాదిరిగా ఆదివారం రాత్రి షాపు మూసివేశాడు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ సంభవించి బట్టల షాపు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో షాపులో ఉన్న ఇద్దరు వ్యక్తులు ప్రాణాలతో బయటపడడంతో ప్రాణ నష్టం తప్పింది. ఈ ఘటలో విలువైన దుస్తులు దగ్ధం కావడంతో సుమారు రూ.80లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు యజమాని తెలిపాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

ముగిసిన రాష్ట్రస్థాయి అండర్-17 కబడ్డీ పోటీలు

పినపాక/మణుగూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాలల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి 69వ అండర్ 17బాల బాలికల కబడ్డీ క్రీడా పోటీలు సోమవారం రాత్రితో ముగిశాయి. సోమవారం జరిగిన ఫైనల్స్‌లో బాలికల విభాగంలో ఖమ్మం, నల్లగొండ జట్లు తలపడగా ఖమ్మం బాలికల జట్టు విజేతగా నిలిచింది. రన్నరప్‌గా నల్లగొండ జట్టు, మూడోస్థానంలో మహబూబాబాద్ జిల్లా జట్టు ఇక బాలుర విభాగంలో ఖమ్మం, హైదరాబాద్ జట్లు తలపడగా హైదరాబాద్ జట్టు విజయాన్ని కైవసం చేసుకోగా.. ఖమ్మం బాలురజట్టు రన్నరప్‌గా నిలిచింది. మూడో విజేతగా వరంగల్ జట్టు నిలిచింది. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ విజేతలకు బహుమతులు అందజేశారు.



WANTED
★ హన్మకొండ, సహకార నగర్‌లోని వైష్ణవి మగ్గం వర్క్స్ మరియు బోటిక్ నందు పనిచేయుటకు Ladies Stitching Workers కావలెను. Cont: 9959515022, 6304969937
AJW-257152

PLOT FOR SALE
★ 300 Sq.Yards మెన్ రోడ్డు బిట్ LRS Paid రాఘవపూర్ మం॥ మీదకొండ కమాన్ ప్రక్కన సంప్రదించండి 8106523236
AJW-243450

WANTED
★ హన్మకొండ, సుబేదారిలో గల కె.పి. రెడ్డి మ్యారేజి బ్యూరోకి పార్ట్‌టైమ్ టెలికాలర్స్, కౌన్సిలర్స్ మరియు క్లర్క్ కావలెను. సం॥ప్ర॥ 9908888777
AJW-257153

కంప్యూటర్ శిక్షణ/ ఉపాధి
★ కేవలం 999/-లకే M.S. Office, DTP, Photoshop, TypingSpeed, నేర్పించబడును. SARASWATHI COMPUTERS Address : Ragannadarwaza, Brahmanwada, Hnk. Cont : 7989199393, 9393113929.
AJW-7689

WANTED
★ వరంగల్, దేశాయిపేటలో నూతనంగా ప్రారంభించబడిన టీ పాయింట్‌లో పనిచేయుటకు వర్కర్ కావలెను. సెల్.నెం. 7893654866
AJW-6660

SHOP FOR RENT
★ Well Run Hotel for Rent, Bakery, Tea Shop, Tiffin Center, Fast Food, MirchiPoint, Briyani House, Panshop, Pochammaidan Down Near 80 feet Road. Cont: 7680926830, 9502503637
AJW-6650

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

3+2 స్కీం కలదు

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273 9985411677
వరంగల్ 9949638376 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9949638376
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

గ్రీవెన్స్ ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి

జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చహత్ బాజ్‌పాయ్

90 దరఖాస్తులు స్వీకరించిన కమిషనర్

నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ చహత్ బాజ్‌పాయ్

వరంగల్ కార్పొరేషన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : గ్రీవెన్స్ ద్వారా వచ్చే ఫిర్యాదులు వేగంగా పరిష్కరించాలని వరంగల్ నగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) కమిషనర్ చహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రేటర్ వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించి పరిష్కారనిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా చహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ.. ప్రధానంగా శానిటేషన్, టౌన్‌ప్లానింగ్, ఇంజనీరింగ్, పన్నుల విభాగాలపై ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. మలేరియా విభాగం సిబ్బంది నగరంతో పాటు విలీన గ్రామాలలో దోమలు వ్యాప్తి చెందకుండా దోమల నివారణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరిగిన గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి 90 ఫిర్యాదులు స్వీకరించినట్టు కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ఈ సత్యనా రాయణ, సీఎంహెచ్‌వో డాక్టర్ బొమ్మన రాజారెడ్డి, హార్టికల్చర్ అధికారి రమేష్, ఇంచార్జీ సీపీ రవీందర్, డిప్యూటి కమిషనర్ ప్రసన్నరాణి, పన్నుల అధికారి రామకృష్ణతో పాటు వివిధ విభాగాల వింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు స్వీకరించిన ఫిర్యాదులు ఇలా ఉన్నాయి ఇంజనీరింగ్ - 33, హెల్త్, శానిటేషన్ - 5, ప్రాపర్టీ ట్యాక్స్, రెవెన్యూ - 7, టౌన్‌ప్లానింగ్ - 41, మంచి నీటి సరాఫరా - 2, హార్టికల్చర్ - 2 ఇలా మొత్తం 90 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు.

ప్రజల నుంచి ఫిర్యాదులు ఇలా..

● వరంగల్ పోతననగర్‌కు చెందిన జీడబ్ల్యూఎంసీ ఔట్‌సోర్సింగ్ జవాన్ కుమ్మరి ఈశ్వర్ అనే వ్యక్తి తనకు మునిసిపాలిటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రూ.2.80 లక్షలు తీసుకుని మోసం చేశాడని వరంగల్ కరీమాబాద్‌కు చెందిన మాదాసి భిక్షపతి అనే వ్యక్తి కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. ఇతడిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తన డబ్బులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశాడు.

● గ్రేటర్ 40వ డివిజన్ ఉప్పరోనికుంట వద్ద గల బాక్స్ డ్రైన్ నిర్మాణం పనులు మధ్యలోనే నిలియిపోయాయి, వెంటనే పనులు పునరుద్ధరించాలని స్థానిక కార్పొరేటర్ మరుపల్లి రవి కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

● గ్రేటర్ 1వ డివిజన్ ఎర్రగుట్ట ప్రాంతంలోని శ్రీనివాసకాలనీలో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. వర్షం కురిసిన సమయంలో డ్రైయినేజీ నీరు రోడ్లపైకి వస్తోందనీ ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కమిషనర్‌ను కోరారు.

● గ్రేటర్ పరిధిలోని 55వ డివిజన్ కోమటిపల్లి, భీమారం గ్రామంలో చాలా కాలనీలలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడం వల్ల స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్లు సత్య శారద, స్నేహశబరీష్

వరంగల్ కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో అందిన వినతులను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని కలెక్టర్ సత్యశారద సంబంధిత అధికారులకు సూచించరు. సోమవారం ఆమె కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఇక్కడ పరిష్కారం కానివి ఉంటే అందుకు గల కారణాలను దరఖాస్తుదారులకు లిఖితపూర్వకంగా తెలుపుతూ సరైన సూచనలు అందించాలన్నారు. అధికారులు నిత్యం ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలను పర్యవేక్షించాలన్నారు. ఈ నెల 13వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించాన్నారు. ప్రజావాణిలో మొత్తం 165 వినతులు అందగా వాటిని శాఖల వారీగా ఎండార్స్ చేశారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 45 వినతులు, గృహ నిర్మాణ శాఖకు 15, కలెక్టరేట్‌కు 15, జీడబ్ల్యూఎంసీకి 8, పోలీసు శాఖకు 6, ఇతర శాఖలకు 76 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈవో, ఇన్‌చార్జి డీఆర్‌డీవో రామిరెడ్డి, డీడబ్ల్యూవో రాజమణి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, హౌసింగ్ పీడీ గణపతి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి అనురాధ, బీసీ వెల్ఫేర్ అధికారి పుష్పలత, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి అధికారులు పాల్గొన్నారు.

గుట్కాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మచ్చిక రాజుగౌడ్, యువజన సంఘాల సమాఖ్య వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు

గుట్కాలను విక్రయిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. పల్లె నుంచి పట్నం దాకా కిరాణా షాపులు, పాన్‌షాపుల్లో విచ్చల విడిగా అంబర్, గుట్కా, జేకే రత్న ప్యాకెట్లు అమ్ముతున్నారు. దీంతో యువత వాటికి బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వెంటనే పోలీసులు తనిఖీలు చేపట్టి విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.

హనుమకొండ కలెక్టరేట్‌లో...

హనుమకొండ కలెక్టరేట్ : హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణికి సోమవారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ సమస్యలపై 158 ఫిర్యా దులు వచ్చాయి. ఇందులో ఎక్కువగా హనుమకొండ ఆర్డీవో కార్యాలయానికి 18, హౌసింగ్ పీడీకి 18, గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్‌కు 17 ఫిర్యాదులు రాగా మిగతా ఫిర్యాదులు వివిధ సమస్యలపై వచ్చాయి. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బాధితుల నుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులు సమస్యపై ఎంక్వైరీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే బాధితుల సమస్యలు పరిష్కరిస్తేనే ప్రజలకు ప్రజావాణిపై, ప్రభుత్వంపై నమ్మకం ఉంటుందని, అధికారులు పారదర్శకంగా వ్యవహరించి సమస్యలు పరిష్కరించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జి ల్లా రెవెన్యూ అధికారి వై.వి గణేష్, డీఆర్‌డీవో మేన శ్రీను, పరకాల, హనుమకొండ ఆర్‌డీఓలు డాక్టర్ కె.నారాయణ పాల్గొన్నారు.

'శాశ్వత పరిష్కారం చూపండి'

హసన్‌పర్తి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 55వ డివిజన్ పరిధి భీమారం ముంపు ప్రాంతాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు సోమవారం జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటీవల కురసిన భారీ వర్షాల కారణంగా శ్యామల చెరువు మత్తడి పడి బొడ్రాయి ప్రాంత ప్రజల ఇండ్లలోకి వరదనీరు చేరి నానా ఇబ్బందులు పడ్డారని వినతి పత్రంలో పేర్కొన్నారు. భవిష్యత్తులో భారీ వర్షాల కారణంగా శ్యామల చెరువు మత్తడి పడి వరదనీరు ఇండ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడకుండా మత్తడి నీరు సాఫీగా వెళ్లడానికి శాశ్వత పరిష్కారం చూపించాలని కమిషనర్‌తో పాటు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా వారి వెంట ఈఈ, డీఈలు ఉన్నారు.

పట్టించుకోని పేషంట్ కేర్

ఎంజీఎం క్యాజువాలిటీలో రోగి అవస్థలు



నడుచుకుంటూ వెళుతున్న రోగి

వరంగల్ మెడికల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఎంజీఎం ఆస్పత్రిలో దిగువస్థాయి సిబ్బం ది నిర్లక్ష్యం వల్ల ఎంజీఎం అబాసుపాలవుతోంది. సోమవారం సాయంత్రం ఓ మహిళా రోగి అత్య వసర చికిత్స కోసం ఎంజీఎంకు వచ్చింది. వైద్యు లు చికిత్స అందించి సెలైన్ బాటిల్ పెట్టారు. వార్డుకు తరలించాల్సిన పేషంట్ కేర్ సిబ్బంది పట్టించుకోకపోవడంతో రోగి నడుస్తూ ఉండగా పక్కన సెలైన్ బాటిల్ పట్టుకొని మరో వ్యక్తి వెళుతున్న దృశ్యం కనిపించింది. పైసలిస్తేనే పేషంట్ కేర్ ముం దుకు వస్తున్నారంటూ రోగులు వాపోతున్నారు. సూపర్ వైజర్స్ సైతం మౌనంగా ఉంటూ పరోక్షంగా సహరిస్తున్నట్లు తెలుస్తోంది.

అటవీ గ్రామంలో ట్రెయినీ ఐఏఎస్‌లు

లెంకలగడ్డలో అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాలల సందర్శన



లెంకలగడ్డ గ్రామంలో పర్యటిస్తున్న ట్రెయినీ ఐఏఎస్‌ల బృందం

కాటారం(మహదేవపూర్ రూరల్), నవంబరు 10(ఆంధ్రజ్యోతి):అఖిల భారత సర్వీస్ శిక్షణ అధికారుల(ట్రెయినీ ఐఏఎస్‌లు)బృందం సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండలానికి చేరుకుంది. ముస్సోరి లాల్ బహదూర్‌శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో శిక్షణ తీసుకుంటున్న ఐఏఎస్ అధికారులు ఎఫ్ఎస్‌ఆర్‌పీ(ఫీల్డ్ స్టడీ రీసెర్చ్ ప్రోగ్రా ం)లో భాగంగా నీతిఆయోగ్ అస్పిరేషన్ బ్లాక్ మండలమైన పలిమెలలో పర్యటన కోసం వచ్చారు. వారికి అధికారులు లెంకలగడ్డ గ్రామ పంచాయతీ శివారులో ఘనంగా స్వాగతం పలికారు. ఆదిత్యసింగ్, మయాంక్ ఖండేల్‌వాల్, మణిమాల, వాల్‌సింగ్, పవార్‌అక్షయ్‌విలాస్, రితికరాయ్‌లతో కూడిన శిక్షణ ఐఏఎస్ అధికారుల బృందం లెంకలగడ్డలో పర్యటించి గ్రామస్థులతో కలిసి పలు వాడల్లో తిరిగి పరిసరాలను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి సౌకర్యాలను, సేవలందుతున్న తీరును పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్థాయి అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి పలు శాఖలకు చెందిన వివరా లు అడిగి తెలుసుకున్నారు. ట్రెయినీ ఐఏఎస్‌ల బృందం గ్రామంలో బ స చేసి మంగళవారం శ్రమదానం, సబ్‌సెంటర్ తనిఖీ, కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన తదితర అంశాల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు.

రోజుకు రూ.5వేలు చెల్లించండి

ఎస్‌బీఐకి కన్స్యూమర్ కోర్టు జరిమానా

ఆస్తి పత్రాలు తిరిగి ఇవ్వనందుకు బాధితుడి ఫిర్యాదు

వరంగల్ చౌరస్తా, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తీసుకున్న రుణం చెల్లించిన తర్వాత బాధితుడికి ఆస్తి పత్రాలు తిరిగి ఇవ్వనందుకు కన్స్యూమర్ కోర్టు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు జరిమానా విధించింది. పత్రాలు ఇచ్చేవరకు రోజుకు రూ.5వేల చొప్పున పరిహారం చెల్లించాలని ఆదేశించింది. వరంగల్ నగరానికి చెందిన న్యాయవాది ఆర్. నాగేంద్రాచారి కథనం ప్రకారం..వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన డి. మల్లేశం అనే వ్యక్తి తన ఆస్తిపత్రాలను తాకట్టు పెట్టి పోచమ్మ మైదాన్‌లోని ఎస్‌బీఐ బ్రాంచి నుంచి రుణం తీసుకున్నాడు. తిరిగి చెల్లించిన తర్వాత తన ఆస్తి పత్రాలను ఇవ్వాలని కోరడంతో అవి పోయాయని.. తిరిగి ఇవ్వలేమని చెప్పారు. దీంతో బాధితుడు వరంగల్ కన్స్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేశాడు. దీనిపై ఈనెల 7న విచారణ జరిపిన కోర్టు సదరు బ్యాంకు వారికి జరిమానా విధించింది. ఇప్పటినుంచి ఆస్తి పత్రాలు ఇచ్చే వరకు రోజుకు రూ.5 వేల చొప్పున నష్టపరిహారంతో పాటు మానసిక వ్యధకింద రూ. లక్ష, కోర్టు ఖర్చుల కింద మరో రూ.25 వేలు చెల్లించాలని బ్యాంకువారిని ఆదేశించింది.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న వరంగల్, హనుమకొండ కలెక్టర్లు సత్యశారద, స్నేహశబరీష్

హనుమకొండ/వరంగల్ కలెక్టరేట్, అక్టోబరు 10 (ఆంధ్రజ్యోతి) : వానాకాలం పంట సీజన్‌కు సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనాతో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం వానా కాలం పంట కొనుగోలుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎస్‌కే రామక్రిష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా తెరవలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు మాట ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు, ప్యాడీ క్లీనర్లు సిద్ధం చేసుకో వాలని సూచించారు. మంత్రి తుమ్మల నాగే శ్వర రావు మాట్లాడుతూ.. అకాల వర్షాల కారణంగా లక్షా పది వేల ఎకరాల పంట నష్టం జరిగిందనిఅన్నారు. జిల్లా కలెక్టర్ అధ్య క్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుపుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా ప ని చేయాలని అన్నారు. ప త్తి, ధాన్యం పంటలను ఆరబెట్టుకుని నిర్ణీత తేమ శా తం వచ్చిన తర్వాత కొను గోలు కేంద్రాలకు తీసుకొని వెళితే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి సూచించారు. సీఎస్‌కే రామ క్రిష్ణారావు మాట్లాడుతూ నవంబర్‌లో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంతో అందించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పీడీ డీఆర్‌డీవో మేన శ్రీను, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి ఎండీ వాజిద్ అలీ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే వరంగల్ జిల్లా నుంచి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కిష్టయ్య, జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, లీగల్ మెట్రాలజీ అధికారి మనోహర్, జిల్లా రవాణా అధికారి శోభన్‌బాబు పాల్గొన్నారు.

పరేషాన్‌లో పంచాయతీలు

(5వ పేజీ తరువాయి)

వినియోగించుకోలేని దీనమైన పరిస్థితులు నెలకొన్నాయి. కేంద్ర గ్రాంట్ 2024 ఆగస్టు నుంచి నిలిచిపోగా, రాష్ట్ర ప్రభుత్వ నిధులు 2023 ఆగస్టు నుంచి ఆగిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా గ్రామ జనాభాను బట్టి తలా ఒక్కంటికి రూ. 108 చొప్పున విడుదల చేయాల్సి ఉంది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాం నుంచే స్టేట్ ఫైనాన్స్ నిధులు నిలిచిపోగా, కాంగ్రెస్ ఆదే దారిలో పయనిస్తోంది.

జనరల్ ఫండ్ విడుదలకు కూడా అడ్డంకులు ఏర్పడుతున్నాయి. గ్రామ పంచాయతీలు సొంతంగా జమ చేసుకున్న ఫండ్‌ను కూడా ఉపయోగించుకోలేక పోతున్నాయి. గ్రామాల్లో వసూలు చేసే ఇంటి పన్నుల ద్వారా సమకూరే నిధులను కార్యదర్శులు ట్రెజరీ కార్యాలయాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు జమ చేస్తారు. ఆ నిధులను అవసరమైనప్పుడు కార్యదర్శులు చెక్కులు డిపాజిట్ చేయడం ద్వారా తిరిగి డ్రా చేస్తారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1708 గ్రామ పంచాయతీలు ఉండగా ట్రెజరీలలో పంచాయతీ కార్యదర్శులు జమ చేసిన నిధులు సుమారు రూ. 70 కోట్ల వరకు ఉంటాయని అంచనా. ఆ నిధులను కార్యదర్శులు డ్రా చేసి గ్రామాల్లో అవసరమైన వాటికి ఉపయోగిస్తారు. 15 నెలలుగా అంటే ఆగస్టు 2024 నుంచి జనరల్ ఫండ్ నిధులు కూడా విడుదల కావడం లేదని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. గ్రామాల్లో వివిధ పనుల చేపట్టేందుకు అవసరమైన డబ్బుల కోసం చెక్కులు డిపాజిట్ చేస్తే పాస్ కావడం లేదని చెబుతున్నారు.

పంచాయతీల్లో పాలకవర్గాల కాలపరిమితి ముగిసిన నాటి నుంచి రోజువారి పారిశుద్ధ్యం, ట్రాక్టర్లలో డీజిల్ పోయించడం, వాటికి మరమ్మతులు, బ్లీచింగ్, బయోటెక్స్, ఫాగింగ్ తదితర సామాగ్రి కోసం దుకాణాల్లో ఖాతాలు పెట్టామని, సకాలంలో బిల్లులు చెల్లించపోవడంతో మళ్లీ సామాగ్రి ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు. పెండింగ్‌లో ఉన్న చెక్కులను వెంటనే క్లియర్ చేయించడంతో పాటు ట్రెజరీకి అనుసంధానం లేకుండా నేరుగా చెల్లింపులు జరిపేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా మండల అభివృద్ధి అధికారులకు పంచాయతీ కార్యదర్శులు మొరపెట్టుకుంటున్నారు. వినతి పత్రాలను అందజేస్తున్నారు. అయినా ఫలితం కనిపించడం లేదు.

భారీ వర్షాలతో కుదేలు

ఇటీవల మొంథా తుఫాను ప్రభావం వల్ల కురిసిన భారీ, అతి భారీ వర్షాలతో వరంగల్, హనుమకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. సహాయక చర్యలు చేపట్టేందుకు డబ్బులు లేక పంచాయతీలు చేతులెత్తేశాయి.

పంచాయతీలకు నిధులు ప్రధానంగా ప్రజలు పన్నుల, ఇతర ఆదాయాల నుంచి సమకూరుతాయి. ఎంపీలు,, ఎమ్మెల్యేల కోటా నుంచి కూడా పంచాయతీలకు నిధుల కేటాయింపు జరుగుతుంది. పంచాయతీలకు ఈ నిధులే ఆధారం. పంచాయతీలోని ఆవాసాలను బట్టి ఆయా పంచాయతీలకు ఈ నిధులు సమకూరుతాయి. రాక కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు విడుదల అవుతాయి. ఆర్థిక సంఘం నుంచి ఆయా గ్రామ పంచాయతీకలు జనాభా ప్రాతిపదికన సరాసరి రూ. 10 నుంచి రూ. 15 లక్షల వరకు నిధులు అందుతాయి. ఈ నిధులు నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాలో జమవుతాయి. పరిశ్రమలు, గనులు ఉన్న గ్రామ పంచాయతీలకు వాటి నుంచి రాయల్టీ రూపంలో కూడా నిధులు వస్తాయి. రైస్ మిల్లులు, కంకరమిల్లులు, ప్రైవేటు సెక్టార్, కార్పొరేట్ కంపెనీలు ఇతర సంస్థల నుంచి ఈ నిధులు సమకూరుతాయి.

జల్లెడలా జిల్లా..



- వరంగల్ జిల్లాలో విచ్చలవిడిగా బోరు బావుల తవ్వకాలు
- నిబంధనలు పాటించని యజమానులు
- పట్టించుకోని అధికారులు
- అభాసుపాలవుతున్న వాల్టా చట్టం

మామునూరు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలో విచ్చలవిడిగా బోరుబావులు తవ్వుతున్నారు. భూమిని జల్లెడలా మార్చేస్తున్నారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి రోజుకు 100 నుంచి 130 బోర్లు వేస్తున్నారు. ఇంటింటికీ బోర్లు ఉన్నా రికార్డుల్లో మాత్రం 10 శాతం కుడా నమోదు కావడం లేదు. అనుమతి లేకుండా ఇష్టారీతిన బోర్ల తవ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఒకప్పుడు పంటపొలాలకు పరిమితమైన బోర్లు ఇప్పుడు ఇళ్లలో వేస్తున్నారు. బోర్లు తవ్వాలంటే సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలి. కాని ఈ నిబంధనను ఎవరూ పాటించడంలేదు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవనే మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు.



బోర్లకు డిజిటల్ మీటర్లు తప్పనిసరి..

పరిశ్రమలు, అపార్ట్‌మెంట్లు, ఇతర పెద్ద ప్రాజెక్టులకు సంబంధించిన బోరుబావులకు విధిగా డిజిటల్ వాటర్ ఫ్లో మీటర్లు ఉండాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశించాయి. ఆ మీటర్లు భూగర్భ జలాల వాడకాన్ని లెక్కించడానికి సహాయపడతాయి. దీన్ని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ అథారిటీ (సీజీడబ్ల్యూఏ) లేదా రాష్ట్రస్థాయి అధికారులు పర్యవేక్షించాలి.

పన్నులు వసూలు చేయడంలో విఫలం..

వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు ఎన్ని బోర్లు ఉన్నాయో అధికారుల వద్ద లెక్కలు లేవు. 2023 జీవో ప్రకారం కమర్షియల్ బోర్లకు ప్రభుత్వం పన్ను విధించింది. ఈ ఏడాది 50 లక్షలు వసూలు చేయాలని టార్గెట్ విధించింది. కాని రూ.12 లక్షలు మాత్రమే వసూలయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ. నగర పరిధిలో మునిసిపల్ అధికారులు పన్నులు వసూలు చేయాలి. కాని కమర్షియల్ బోర్లు భూగర్భజలశాఖకు సంబంధించినవని చెప్పి పై రెండు శాఖల అధికారులు చేతులు దులుపుకుంటున్నారు.

పరిమితికి మించి వాడితే ఫీజులు కట్టాల్సిందే..

కమర్షియల్ బోరు బావులకు ప్రభుత్వం పన్ను విధించింది. పరిమితికి మించి నీటిని వాడితే ప్రాంతాన్ని బట్టి అదనంగా తోడే నీటికి ఫీజులు కట్టాల్సిందేనని జీవో జారీ చేసింది.

అధికారుల చర్యలు శూన్యం..

బోరు వేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి. వాల్టాచట్టం ప్రకారం బోరుకు పర్మిషన్, ఇంకుడు గుంతలు, నిర్ణీత దూరం వంటి నిబంధనలు పాటించాలి. లేదంటే కఠిన చర్యలు ఉంటాయి. అవసరమైతే బోరుబావిని సీజ్ చేసే అధికారాన్ని వాల్టాచట్టం కల్పించింది. కాని అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదు. నామమాత్రపు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు.

శాఖల మధ్య సమన్వయం లేదు..

మేరు అశోక్, భూగర్భ జలశాఖ అధికారి



జిల్లా పరిధిలో ఇప్పటివరకు 116 కమర్షియల్ బోరుబావులకు మాత్రమే ఎన్‌వోసీలు ఇచ్చాం. ఇంకా ఐదు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. మిగతా వారికి నోటీసులు ఇస్తే చాంబర్ ఆఫ్ కామర్స్ వారు అడ్డుపడుతున్నారు. ఇందులో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకనే టార్గెట్ రీచ్ కాలేకపోతున్నాం. దానికి తోడు సిబ్బంది తక్కువ ఉండటంతో ఫీల్డ్ వర్క్ నెమ్మదిగా కొనసాగుతోంది.



ఇంకా నిర్మాణం పూర్తి కాని ఆర్చి

కాళేశ్వరా.. మన్నించు..

- సరస్వతి పుష్కరాల పనులు ఇప్పటివరకు పూర్తికాని వైనం
- నిద్రావస్థలో ఎండోమెంట్ అధికారులు, కాంట్రాక్టర్లు
- పట్టించుకోని పాలకులు

మహదేవపూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పరమశివుడి సన్నిధిగా పేరొంది.. భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతున్న కాళేశ్వరాలయానికి నిత్యం భక్తుల రాక పెద్ద ఎత్తున ఉంటుంది.. విజయవంతంగా సరస్వతి పుష్కరాలు సైతం ముగిశాయి. అతిశయోక్తి ఏమిటంటే సరస్వతి పుష్కరాలకు మొదలైన అభివృద్ధి పనులు ఇంతవరకు పూర్తికాకపోవడం విడ్డూరం. ఎండోమెంట్ ఆధ్వర్యం లో చేపట్టిన రూ.3 కోట్ల పనులు ఇంకా నత్త నడకన సాగుతూనే ఉన్నాయి. 2027 గోదావరి పుష్కరాల వరకైనా ఈ ప నులు పూర్తయ్యేనా అని ప లువురు విమర్శిస్తున్నారు. అన్నీ ఉన్నా అల్లుడి నోట్ల శని ఉన్నట్లు నిధులు మంజూరైనా ఇంతవరకు పనులు ప్రారంభం కాకపోవడం విడ్డూరంగా ఉంది.

ఇంకా పూర్తి కాని ఆర్చి పనులు

పుష్కరఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ఆర్చి పనులు ఇంకా పూర్తి కాలేదు.. అంతేగాకుండా ఆర్చి నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన సెంట్రింగ్ కర్ర రహదారికి అడ్డంగా ఉండడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. రూ.40 లక్షలతో ఏర్పాటు చేస్తున్న ఆర్చి నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కల్యాణ మండపం షెడ్డు , శారద మండపం కల్యాణ కట్ట పనులు, కల్యాణం రేకుల షెడ్డు, ప్రసాద కౌంటర్ నిర్మాణ పనులు ఇంకా అలాగే ఉండిపో యాయి. అధికారులు, కాంట్రాక్టర్లు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో ఎవరికి అర్థం కాని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు పట్టించుకుని సరస్వతి పుష్కరాల పనులు పూర్తి చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

ముక్కోటి గొంతుకలు శోకతప్తం

(5వ పేజీ తరువాయి)

పాటల్లో కొన్ని. తనను ఆదరించి అక్కున చేర్చుకున్న ఓ తల్లి మరణించిన సందర్భంలో రాసిన ఎచూడ చక్కని తల్లి.. చుక్కల్లో జాబిల్లిా పాట గుండెల్ని పిండేస్తుంది. అందెశ్రీని కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది.

పలువురు సాహిత్యకారుల సంతాపం

అందెశ్రీ మృతి పట్ల ఓరుగల్లు సాహితీ లోక దిగ్భ్రాంతికి లోనయింది. ఆయన మృతి పట్ల పలువురు కవులు, రచయితలు తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఆయన మరణ వార్త తెలియగానే హైదరాబాద్‌కు హుటాహుటిన తరలి వెళ్లారు. కడసారి కన్నీటితో వీడ్కోలు పలికారు. అం దెశ్రీతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వరంగల్‌లో జరిగిన పలు సాహితీ కార్యక్రమాల్లో ఆయనతో వేదిక పంచుకున్న జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

సమాజంలో జరుగుతున్న అనేక సంఘటనల పట్ల స్పందించి అశువుగా కవిత్వం చెప్పిన కవి పండితుడు అందెశ్రీ అని కాళోజి ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగిళ్ల రామశాస్త్రి, విఆర్ విద్యార్థి అన్నారు. ఆయన సాహిత్యానికి చేసిన కృషికి గుర్తింపుగా కాళోజీ ఫౌండేషన్ ప్రజా కవి పురస్కారాన్ని ప్రదానం చేసిందని గుర్తు చేసుకున్నారు. అందెశ్రీ మరణం తెలుగు సాహితీ లోకానికి తీరని లోటని పేర్కొన్నారు. అందెశ్రీ మృతి పట్ల ప్రముఖ నవలా రచయిత అంపశయ్య నవీన్, కవులు పొట్లపల్లి శ్రీనివాస రావు, గంటా రామిరెడ్డి, ఆచార్య బన్న అయిలయ్య, పందిళ్ల అశోక్ కుమార్, ఆగపాటి రాజ్ కుమార్ తదితరులు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ రాసిన అందెశ్రీ మరణం సాహితీ లోకానికి తీరని లోటని పేర్కొన్నారు. అందెశ్రీ మృతి పట్ల సహృదయ సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు గిరిజన మనోహర్ బాబు, పోతన విజ్ఞాన పీఠం, తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య హనుమకొండ అధ్యక్షుడు ఓడపల్లి చక్రపాణి, వరంగల్ అధ్యక్షుడు మాడిశెట్టి రమేష్, తెలంగాణ అర్చక సమాఖ్య అధ్యక్షుడు ఉపేంద్ర శర్మ, ఆర్య వైశ్య జాతీయ ఫెడరేషన్ నాయకుడు గట్టు మహేష్‌బాబు సంతాపం ప్రకటించారు. అందెశ్రీ తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన మహనీయుడని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి కవులు, కళాకారులకే కాదు యావత్ తెలంగాణకు తీరని లోటని పేర్కొన్నారు.

మానుకోటతో అనుబంధం

మహబూబాబాద్ టౌన్ (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజా కవి అందెశ్రీ మానుకోట జిల్లాకు అనేక మార్లు వచ్చి సభల్లో తన పాటల ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేసి ఉద్యమం వైపు నడిపించారు. 2008, 2009లో రెండు పర్యాయాలు స్థానిక సమైక్య జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో జరిగిన పలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2009 సంవత్సరంలో జిల్లాకు వచ్చిన సమయంలో కురవి వీరభద్రస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. చిన్న గూడూరుకు వెళ్లి ప్రముఖ కవి దాశరధి కృష్ణమాచార్యులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పులకించిన జీడికల్

- కనులపండువగా సీతారాముల కల్యాణం
- మార్మోగిన రామనామ స్మరణ
- పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే శ్రీహరి
- పెద్ద సంఖ్యతో తరలి వచ్చిన భక్తులు

లింగాలఘణపురం నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రెండో భద్రాద్రిగా పేరుగాంచిన వీరాచల జీడికల్ పుణ్యక్షేత్రం.. సోమవారం కార్తీక మాస తిరుక్కల్యాణ మహోత్సవ వేళ 'భక్త'గిరిగా పోటెత్తింది. కార్తీకమాస పునర్వసు నక్షత్రాన జీడికల్‌లో బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా తిరుక్కల్యాణం కమనీయంగా సాగింది.. మంగళవాయిద్యాలు మార్మోగుతుండగా స్వామివారిని పల్లకిలో మాడవీధుల గుండా ఊరేగింపుగా తీసుకొచ్చారు. తిరుక్కల్యాణానికి ఉభయ వేదాంత ప్రవచకులు విజయసారథి ఆచార్య, శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో వేదపండితులు సంకల్పం చేసి సర్వ విజ్ఞాన శాంతికోసం విశ్వక్సేన పూజలు, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా సీతారామచంద్రులకు రక్షసూత్రాలను తొడిగి జగత్కల్యాణార్థం మంత్రధార పూర్వకంగా కన్యాదానం చేశారు. దేవతామూర్తులకు జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని శిరస్సుపై పెట్టిన పండితులు మాంగళ్యపూజల నడుమ అమ్మవారికి స్వామివారి చేత మాంగళ్య ధారణ చేయించి శుభలగ్న కైంకర్యాలను కన్నులపండువగా నిర్వహించారు. కల్యాణోత్సవంలో 58 జంటల పుణ్యదంపతులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే..

ఆలయ సంప్రదాయం ప్రకారం పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమర్పించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చిందం వంశీ పర్యవేక్షణలో భారీ ఏర్పాట్ల నడుమ వేడుకలు జరిగాయి. కల్యాణం అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి జీడికల్ ఆలయాభివృద్ధికి రూ.2లక్షల విరాళం అందజేశారు.



తలంబ్రాలు, పట్టు వస్త్రాలను తీసుకొస్తున్న ఎమ్మెల్యే కడియం

కార్యక్రమంలో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ భీమ్‌శర్మ, దేవస్థానం చైర్మన్ ఏలె మూర్తి, తాజా మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కొల్లూరు శివకుమార్, చిల్పూరు గుట్ట దేవస్థా నం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, పోరెడ్డి మల్లారెడ్డి, ఆలయ సిబ్బంది భరత్‌కుమార్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

భారీ ఏర్పాట్లు..

జనగామ జిల్లా నుంచే కాకుండా హైదరాబాద్, ఖమ్మం, సిద్దిపేట, రంగారెడ్డి, మేడ్చల్, యాదాద్రిభువనగిరి, ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచి హాజరైన అశేష భక్తజనుల నడుమ రాములోరి కల్యాణాన్ని తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. భక్తులకు అసౌకర్యాలు తలెత్తకుండా జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఈవో చిందం వంశీ భారీ ఏర్పాట్లను చేపట్టారు. భక్తులు గర్భాలయంలోని స్వామివారి మూలవిరాట్టు దర్శనం కోసం బారులు తీరిన క్రమంలో ఎలాంటి తోపులాటలు జరగకుండా బారికేడ్ల నిర్మాణం, తాగునీటి వసతి, అత్యవసర వైద్య సదుపాయాలు, ఫైరింజన్, పోలీస్‌కంట్రోల్ రూమ్, హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేశారు. డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. డీసీపీతో సహా ఏసీపీ భీమ్‌శర్మ, సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి సహా నలుగురు సీఐలు, ఎస్సై శ్రవణ్‌కుమార్ సహా ఎనిమిది మంది ఎస్సైలు, నలుగురు ఏఎస్సైలు, 50 మంది కానిస్టేబుళ్లు, 25 మంది హోంగార్డులు, 25 మంది ఎన్‌సీసీ వలంటీర్లు విధుల్లో పాల్గొన్నారు.



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఆధునిక సాధనాలతోనే పరిశోధనలు సాధ్యం

ఎన్ఐటీ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి



ఆధునిక సాంకేతిక పరికరాల వివరాలు తెలుసుకుంటున్న బిద్యాధర్ సుబుధి, తదితరులు

హనుమకొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పరిశోధనలను ప్రోత్సహించడంలో, సామాజిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ఆవిష్కరణలను పెంపొందించడంలో ఆధునిక విశ్లేషణాత్మక సాధనాలు ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంటాయని వరంగల్ ఎన్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అన్నారు. ముఖ్య అతిధిగా హాజరై ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వరంగల్ నిట్‌లో ప్రపంచ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యాక్సెసబుల్ అనలిటకల్ టెక్నాలజీ (ఏఏటీ-25)పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా నిట్ క్యాంపస్‌లో సాంకేతిక ప్రదర్శనను కూడా నిర్వహించారు. సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ (సీఆర్ఐఎఫ్), థర్మోఫిషర్ సైంటిఫిక్, కీసైట్ టెక్నాలజీస్, నెట్‌వెబ్ టెక్నాలజీస్ సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించాయి. శాస్త్రీయ పరికరాల రంగంలో ప్రముఖ కంపెనీలు అయిన థర్మోఫిషర్ సైంటిఫిక్, కీసైట్ టెక్నాలజీస్, నెట్‌వెబ్ టెక్నాలజీస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ కంపెనీలు తమ అత్యాధునిక, విశ్లేషణాత్మక సాంకేతికలతో తాజా పురోగతులను ప్రదర్శించాయి. వరంగల్ ఎన్ఐటీ, సమీప కళాశాలల నుండి అధ్యాపకులు, విద్యార్థులు సహా 150 మందికిపైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సీఆర్ఐఎఫ్ హెడ్ ప్రొఫెసర్ వీరేష్ బాబు, కెమిస్ట్రి విభాగం ప్రొఫెసర్ కాశీనాథ్, ఈసీ విభాగం ప్రొఫెసర్ ఆంజనేయులు, సాంకేతిక అధికారులు గొల్లపల్లి రామ సంజీవిని, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానానికి భూములు ఇవ్వలేం..

మేడారం రైతుల నిరసన



తమ భూముల వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

తాడ్వాయి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): దేవాలయ అభివృద్ధికి అధికారులు అడుగుతున్న భూమిని తాము ఇవ్వలేమని ఆదివాసీ రైతులు సోమవారం తేల్చిచెప్పారు. దేవస్థానం వెనకాలగల 19ఎకరాల 27గుంటల భూమిని మాస్టర్ ప్లాన్ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అయితే గతంలోనే రైతులతో మేడారంలో సమావేశమైన అధికారులు రైతులతో చర్చించినప్పటికీ సఫలం కాలేదు. మొత్తం 43 మంది రైతులు ఉండగా ప్రభుత్వ భూములు కలిగిన 16మంది రైతులను అధికారులు ఒప్పించి మిగతా వారిని కూడా ఒప్పుకునేలా ఇబ్బంది పెడుతున్నారని నిరసనకు దిగడం జరగిందన్నారు. తాతలముత్తాత నుంచి జ్ఞాపకార్థంగా వస్తున్న భూములు కోల్పోవడం తమకు ఇష్టం లేదని వాపోతున్నారు. భూ సేకరణ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మేడారం పంట నష్ట పరిహార సాధన సమితి అధ్యక్షుడు కృష్ణార్జున్, రైతులు రమేష్, జనార్దన్, యాదగిరి, దీపక్, పాపారావు, లక్ష్మణ్‌రావు, రామేశ్వరావు, సుధీర్, వినోద్, లక్ష్మణ్ తదితర రైతులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను నవంబర్ 21, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :ఆదిలాబాద్- రాజీవ్‌నగర్	
664857015020	నలిగే నలిగే
శాఖపేరు: ఆరిపేట	
220062001449	గుండవేణి అఖిల్
220062000754	మామిడి అక్కమ్మ
220062000993	మామిడి అక్కమ్మ
220062001697	కాంబోజ రమేష్
220062001745	దొనకొండ గంగ కిశోర్
220062001782	రాస క్రాంతి కుమార్
220062001839	ఫరావ ఎ
220062001896	గడ్డం హారిక
శాఖపేరు :భూపాలపల్లి	
440062002467	రేపాక వెంకటేశ్వర్లు
440062002644	పుల్ల సృజన్
440062003194	దరావత్ ఈర్యా
శాఖపేరు :బోధన్	
376962007265	సయ్యద్ ఉస్మాన్
శాఖపేరు :బోయిన్‌పల్లి	
761262000245	చిక్కొండ్ర నాగమ్మ
శాఖపేరు :చందంపేట	
220162001169	మేరుగు సాయి కిరణ్
220162001407	బంటు లక్ష్మి
శాఖపేరు :దేవరయాంజాల్	
221862002680	గుంపల్లి వెంకటయ్య
221862002049	బాషమోని విజయ్
శాఖపేరు :గజ్వేల్	
774157000031	జగత్ కిషోర్ ఉపాధ్యాయ్
శాఖపేరు :హుస్నాబాద్	
787562000698	బైరి రాము
శాఖపేరు :హుజూరాబాద్-తెలంగాణ	
362962005898	గూడెపు శ్రీనివాస్
362962005901	గుర్రం రాజు
362962006286	ప్రణీత జన్ను
శాఖపేరు :హైదరాబాద్-అల్కాపురి టౌన్‌షిప్	
728662001193	అంజిక ప్రసాద్ రావ్
శాఖపేరు :హైదరాబాద్-కొండాపూర్	
424557000013	కిషన్ కుమార్ సింగ్
శాఖపేరు :హైదరాబాద్-ఎల్బీనగర్	
131462001813	అప్పారావు మున్నవ
శాఖపేరు :హైదరాబాద్-రాంపల్లి	
465662000160	గన్పూజ వెంకటరమణారావు
శాఖపేరు :హైదరాబాద్-తిలక్ రోడ్	
453457000008	నిఖిల్ ఎం సాహు
శాఖపేరు :హైదరాబాద్ -తుక్కుగూడ	
721362000688	తాళ్ల ప్రభు
శాఖపేరు :హైదరాబాద్-అల్వాల్	
111757000026	ప్రశాంతి తడకమళ్ల
111757000027	ప్రశాంతి తడకమళ్ల
111762002154	వ్యాయపతి బాలరామ్‌దాస్
శాఖపేరు : హైదరాబాద్-చందానగర్	
058857000049	మేనటి మహేష్
శాఖపేరు :హైదరాబాద్-గచ్చిబౌలి	
111462005740	రాజేష్ గొట్టిముక్కల
శాఖపేరు :హైదరాబాద్-హస్తినాపూర్	
386657000040	సిహెచ్ రమేష్
శాఖపేరు :హైదరాబాద్-కూకట్‌పల్లి	
631262032964	నరేంద్ర భారతి మరిస
శాఖపేరు :హైదరాబాద్-మాదాపూర్	
004062025637	సంగీత ఇంగ్లే
004062025616	సంగీత ఇంగ్లే
004062029656	మాదాసు మల్లిఖార్జున
శాఖపేరు :ఇప్పగూడెం	
286362002126	కత్తుల గాలయ్య
శాఖపేరు :జగిత్యాల	
280862000697	వాగళ్ల సతీష్
280862009248	దొనకంటి రాజేశ్వరి
శాఖపేరు :జనగాం	
070362016723	మాచర్ల కుమార్
070362017781	కందుల మంజుల
శాఖపేరు :కరీంనగర్	
043857000118	సయ్యద్ అతిఖుద్దీన్
శాఖపేరు :కరీంనగర్-కోతిరాంపూర్	
240062002013	సయ్యద్ అబ్దుల్ సలాం
శాఖపేరు :కరీంనగర్-మంకమ్మతోట	
130762002628	కడకుంట్ల రాజమల్లేష్
శాఖపేరు :కార్వాన	
630857001905	టివి ప్రసాద్‌గుప్తా
శాఖపేరు :కొకనవానిపల్లె	
222262001125	అరుకలి గోవిందమ్మ
శాఖపేరు : కోరుట్ల	
775562000685	బట్టి సుమన్
శాఖపేరు :కూకట్‌పల్లి -నిజాంపేట్	
180557000084	మేడిశెట్టి సాయినిఖిల్
శాఖపేరు :లింగంపల్లి	
762162000632	కదాశ గంగాధరరావు
శాఖపేరు :మాదాపూర్	
220762000793	లంక భీమయ్య
220762001103	మొనుగూరి నర్స
శాఖపేరు :మహబూబాబాద్	
750162004048	బోడ రమేష్
750162003414	దిడ్డిమల్ల శంకర్
శాఖపేరు : మహబూబ్‌నగర్	
068962030826	సిద్ది శంకరయ్య
068962031354	ఎల్లప్ప కొత్త
068962031419	కమగంటి శ్రీహరి
068962032004	ఎ సరిత
068962032907	గుండమల్ల అలివేలు
శాఖపేరు : మెదక్	
069062023808	కాట్రోత్ బిజ్జ
069062025281	పూలబోయిన మల్లేశం
శాఖపేరు :మిర్యాలగూడ	
280662007806	మట్టయ్య బెల్లంకొండ
280657000014	బరి నరేష్
280662008356	గుగులోతు లలిత
శాఖపేరు :మోతీల	
236757000040	రాజు బంగారి
శాఖపేరు :ముధోల్-ఆంధ్రప్రదేశ్	
204562001717	గజగిరి చిన్న మారుతి
204562006703	ధర్మపురి రాజ్
204562005173	రామజోయిన సురేష్
శాఖపేరు :నాగర్ కర్నూల్	
377762005717	బోయ శ్రీశైలం
శాఖపేరు :నకిరేకల్	
380062005420	వంటిపాక ప్రవీణ్
శాఖపేరు :నల్గొండ	
059962009891	మహ్మద్ యూనుస్
శాఖపేరు :పరకాల	
749262002663	మారపెల్లి రేణుక
శాఖపేరు : పెద్దపల్లి	
068362016711	కొమురవెల్లి రమేష్
శాఖపేరు :సాలిక్‌పూర్	
286562002116	జంగిరాజు
286562002129	ముస్త్యాల రేణుక
శాఖపేరు :షాద్‌నగర్	
379962005130	రాసూరి వెంకటేశ్
శాఖపేరు :సిద్దిపేట	
069162020851	రామోజ్ల భాగ్యలక్ష్మి
069162023368	యాళ్ల లింగారెడ్డి
శాఖపేరు :సిరిసిల్ల-తెలంగాణ	
363262005077	పెరిక్ల అనిల్
363262006153	గుర్రిక్ల ప్రశాంత్
శాఖపేరు : సూర్యాపేట	
280762009545	పోతం స్వాతి
శాఖపేరు :ఉప్పల్	
222362001260	కురువ రామాంజనేయులు
శాఖపేరు :ఉత్తనూర్	
222462001285	హరిజన శల్లేకు
222462001292	బోయ తిరుమలేష్
శాఖపేరు :వనస్థలిపురం	
030462006644	కందుకూరి శివకుమార్
030462006714	వాసుదేవుల రామకృష్ణారెడ్డి
శాఖపేరు :వెల్లుల	
221362001587	లక్ష్మి లక్కంపల్లి
శాఖపేరు :వికారాబాద్	
395862003590	వి అశోక్
395862003038	చేనెటి సుగుణమ్మ
శాఖపేరు :వనపర్తి	
131162023486	మండ్ల చిన్నమ్మ
131162023745	వంగలి వెంకటమ్మ
131162024573	గన్‌రెడ్డి నరహరిరెడ్డి
శాఖపేరు : కడప	
067462011061	పి లక్ష్మి శోభ

తేది:11.11.2025
ప్రదేశం : హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్,హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ (భూపాలపల్లి), జనగాం, మెదక్, కరీంనగర్, జగిత్యాల, జోగులాంబ (గద్వాల్), మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,నిజామాబాద్, నిర్మల్,మంచిర్యాల్, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

అమ్మవారి సన్నిధిలో
దీపోత్సవం

కార్తీక మాసం మూడో సోమవారం సందర్భంగా నగరంలోని శివాలయా ల్లో రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు, వ్రతాలు, ఆచరించారు. సాయంత్రం దేవాలయాల్లో కార్తీక మాసం దీపోత్సవాలను నిర్వహించారు. చారిత్రక భద్రకాళి దేవాలయంలో పూజలు, దీపారాధనలు జరిపించారు. భద్రేశ్వరుడికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు, బిల్వార్చన, పుష్పార్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు. -ఆంధ్రజ్యోతి, వరంగల్ కల్చరల్



పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

హనుమకొండ టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పవిత్ర పుణ్యక్షేత్రాలు తిరుపతి, శ్రీశైలంకు వెళ్లే భక్తుల కోసం వరంగల్ -1 డిపోకు చెందిన హనుమకొండ బస్టాండ్ నుంచి ఏసీ రాజధాని బస్సులను ఏర్పాటు చేసినట్లు సోమవారం వరంగల్ ఆర్ఎం డి. విజయభాను ఒక ప్రకటనలో తెలి పారు. నవంబరు 14 నుంచి ఆర్టీసీ ఏసీ బస్సులు ప్రత్యేక సర్వీసులు హనుమకొండ బస్టాండ్ నుంచి ఉదయం 8 .40 గంటలకు బయల్దేరి తిరు పతికి రాత్రి 11 గంటలకు చేరుకుంటుంది. అలాగే శ్రీశైలంకు హనుమకొండ బస్టాండ్ నుంచి ఉదయం 9 గంటలకు బయల్దేరి ఏసీ రాజధాని బస్సు శ్రీశైలంకు సాయంత్రం 6 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రేటర్ వరంగల్ ప్రయాణికులు, భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవాలని కోరారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పిలుపు నిచ్చారు.

రుద్రేశ్వరుడికి భస్మ ధూళికాభిషేకం

- కార్తీక మాస మూడో సోమవారం విశేష పూజలు
- భారీ సంఖ్యలో హాజరైన భక్తులు



హనుమకొండ కల్చరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండలోని చారిత్రక వేయిస్తంభాల గుడిలో కార్తీకమాసం మూడవ సోమవారం ప్రాతఃకాల ఉత్తిష్ఠ గణపతికి నవరసాలతో అభిషేకం నిర్వహించారు. రుద్రేశ్వర స్వామివారికి అంగన్యాస, కరన్యాసములతో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం 51 కిలోల భస్మంతో భస్మోధూలికాభిషేకం జరిపారు. 200 మంది దంపతులు సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. గజమాలతో రుద్రేశ్వరుడిని అలంకరించారు. సాయంత్రం భజన కార్యక్రమం, చతుర్వేద పారాయణం, నీరాజన మంత్ర పుష్పం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్ర శర్మ, సందీప్ శర్మ, ప్రణవ్ వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ఈవో డి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలి'

శంభునిపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విశ్వనాథకాలనీలోని డ్రెయినేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని రంగశాయిపేట కాలనీల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కర్నె రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన కాలనీలో పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు నగరంలోని విశ్వనాథకాలనీలోకి వరద నీరువచ్చిందని, వరద నీటి ప్రవాహానికి కాలువలల్లో ఇసుక, మట్టి పూరుకుపోయిందని, దీంతో కాలువలు కంపు కొడుతున్నాయని, దోమల బెడద ఎక్కువై కాలనీవాసులు ఇబ్బందిపడుతున్నారని అన్నారు. వెంటనే బల్దియా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 82 మందికి జరిమానా

మట్టెవాడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మద్యం తాగి వాహనం నడిపిన కేసులో 82 మందికి వరంగల్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ కె.లక్ష్మీనారాయణ సోమవారం రూ.85,500 జరిమానా విధించారు. అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన 8 మందికి రూ. 3200 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ సుజాత తెలిపారు.

సుప్రీం కోర్టు మార్గదర్శకాలు పాటించాలి

ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులతో మేయర్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ సుధారాణి

వరంగల్ కార్పొరేషన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నగరంలోని జనసంచార ప్రాంతాల్లో వీధి కుక్కలు లేకుండా సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పాటించాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు. సోమవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో వీధి కుక్కల నియంత్రణపై ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో కమిషనర్ చహత్ బాజ్‌పాయ్‌తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. జనసమూహ ప్రాంతాలైన పాఠశాలలు, రైల్వే, బస్‌స్టేషన్లు, ఆస్పత్రులు, పార్కులు, ఆలయాలు తదితర ప్రాంతాల్లో వీధి కుక్కలు సంచరించకుండా కోర్ట్ నిబంధనల ప్రకారం తగు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఏడబ్ల్యూబీఐ) సూచనల మేరకు 66 డివిజన్‌ల పరిధిలో వీధి కుక్కల నియంత్రణ కోసం మార్గదర్శకాలు సిద్ధం చేయాలన్నారు. టౌన్‌ప్లానింగ్, శానిటేషన్ విభాగాల సిబ్బంది సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఎస్ఈ సత్యనారాయణ, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, సీహెచ్‌వో రమేష్, ఇంచార్జీ సీపీ రవీందర్, డిప్యూటి కమిషనర్ ప్రసన్నరాణితో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వనభోజనాల కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

శంభునిపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం సందర్భంగా ఈనెల 16న ఆదివారం దూపకుంట రోడ్‌లో గల మామిడి తోటలో నిర్వహించే విశ్వబ్రాహ్మణ కార్తీక వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు పిలుపునిచ్చారు. సంఘం జిల్లా నాయకుడు కాసుల ప్రతాప్ అధ్యక్షతన సోమవారం మధ్యకోటలోని విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో వనభోజనాల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం కృష్ణమాచారి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాలోని విశ్వబ్రాహ్మణ కులస్థులు తమ కుటుంబ సభ్యులతో రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్టిమళ్ల రాంభద్రయ్య, పెద్దపల్లి వరప్రసాద్, మట్టెవాడ సూర్యప్రకాశ్, శ్యాంరావు, పెద్దోజు రఘు, రాసమల్ల లింగమూర్తి, పెద్దోజు సురేష్, కాగితపు పరిపూర్ణాచారి, వరుణ్, వంశీ కృష్ణ, రవిచారి, సుధాకర్, దామోదర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక మాసోత్సవాలు

● భవానీ శంకరాలయంలో అన్నపూజ

శంభునిపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కార్తీక మాస ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. రంగశాయిపేటలో గల చారిత్రక భవానీ శంకరాలయంలో సోమవారం పూజారి శివపురం శివప్రసాద్ శర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి భవానీ శంకరుడికి పంచామృతాలతో పాటు నవరస, ఫల, జల, పుష్ప అభిషేకాలు చేశారు. అనంతరం అన్న మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, అన్నపూజలు వైభవోతేకంగా నిర్వహించారు. గర్భాలయంలో కొలువైన భవానీ శంకరుడిని అన్న ప్రసాదాలతో అలంకరించి దీపదూప నైవేద్యాలను సమర్పించారు. భక్తులు పంచాక్షరి నామాలను స్మరించుకుంటూ భవానీ శంకరుడిని దర్శించుకున్నారు. సాయంత్రం కార్తీక దీపాలను వెలిగించారు. ఈ వేడుకల్లో ఆలయ నిర్వాహకులు శ్రీపాద మనోహర్, హరిప్రసాద్, కొల్లూరి యోగానంద్, రాగి శ్రీకాంత్, పొడిశెట్టి ప్రసాద్, బేల శ్యామ్, గోగికార్ శారద, చిట్టిమళ్ల నాగేశ్వర్‌రావు, స్వప్న, రమాదేవి, వింద్యారాణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

రంగశాయిపేటలోని రామలింగేశ్వర ఆలయంలో పూజారులు వెలిదె ప్రదీప్ శాస్త్రి, గంగు రాజేంద్రప్రసాద్ శాస్త్రిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ ముత్తినేని రామ్మూర్తి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశ్వనాథకాలనీలోని ప్రసిద్ధ అభయాంజనేయ ఆలయంలో పూజారి ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పూజలు చేసి కార్తీక దీపాలను వెలిగించారు. ఈ వేడుకల్లో ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దత్తక్షేత్రంలో దీపోత్సవాలు..

వరంగల్ కల్చరల్: నగరంలోని శ్రీగణపతి సచ్చిదానంద వరద దత్తక్షేత్రంలో సోమవారం సామూహికంగా వందలాది మంది భక్తులు కార్తీక పూజలు చేశారు. ఉసిరి చెట్టు, మేడి చెట్టు, ర్యాల, మారేడు, నాగలింగ, తులసీ చెట్ల వద్ద ఉసిరి, పిండి దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. సామూహికంగా శ్రీలలిత సహస్ర నామ పారాయణం, భజనలు చేసి మంగళహారతులు ఇచ్చారు. అనంతరం భక్తులందరికీ కార్తీక మాస వన భోజనాలను ఏర్పాటు చేశారు. అనంతరం వాయినాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దత్తక్షేత్రం ట్రస్టు సభ్యులు జూలూరి శ్రీనివాసరావు, వడిచర్ల శ్రీనివాస్, మాతృ మండలి సభ్యులు , భక్తులు, అర్చకులు రాపాక గోపీకృష్ణశర్మ, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి పాల్గొన్నారు.



దత్తక్షేత్రంలో ఉసిరిచెట్టు వద్ద కార్తీక పూజలు చేస్తున్న భక్తులు



రంగశాయిపేట భవానీ శంకరాలయంలో అన్నపూజ

రయ్యాలకు అవార్డు ప్రదానం



శ్రీధరాచార్యులకు అవార్డు ప్రదానం చేస్తున్న హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

వరంగల్ కల్చరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ వ్యాఖ్యాత రయ్యాల శ్రీధరాచార్యులు అవార్డు అందుకున్నారు. తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్, శ్రీప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ద ఫ్రైడ్ ఆఫ్ ఇండియా - 2025 అవార్డును హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హర్యాన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అందజేశారు. ఫౌండేషన్ జాతీయ చైర్మన్ శ్రీనివాసరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, అతిథులుగా సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, సినీ నటులు రామిశెట్టి దొరైస్వామి, ఫౌండేషన్ ఉమెన్ స్టేట్ ప్రెసిడెంట్ కె.కృష్ణవేణి తదితరులు హాజరయ్యారు. వివిధ రంగాల్లో కృషి చేస్తున్న వారికి ఈ అవార్డులు అందజేసి సన్మానించారు.

ప్రభుత్వ ప్రచారానికే మహిళా సాధికారత

● ఐద్వా నాయకురాలు నలిగంటి రత్నమాల



సెమినార్‌లో మాట్లాడుతున్న ఐద్వా నాయకురాలు రత్నమాల

శంభునిపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారితను ప్రచారానికే వాడుకుంటున్నాయని, ఆచరణలో ఎలాంటి మార్పు లేదని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి నలిగంటి రత్నమాల ఆరోపించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత, ప్రభుత్వ విధానాలు అనే అంశంపై సోమవారం జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు. ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ బాధ్యులు బీట్రా స్వప్న, ఠాగూర్ భవానీ అధ్యక్షతన ఏసీరెడ్డి నగర్‌లోని రఘునాథభవన్‌లో నిర్వహించిన ఈ సదస్సులో రత్నమాల పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యం, సమానత్వం, మహిళా పరిరక్షణను కాలరాస్తున్నాయన్నారు. మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తమ పాత్రను సమర్థంగా పోషించినప్పుడే మహిళా సాధికారిత సాధించినట్టని అన్నారు. మహిళలకు ఉద్యోగ భద్రత లేదన్నారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మహిళల్లో ప్రతిభను గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో ఎమ్డీ జరీనా, పరీదా, కాంపెల్లి అనిత, దుప్పటి రమ్య, ఎం జ్యోతి, వెంకటలక్ష్మీ, షైదం వినోద, లక్ష్మక్క, రాధక, శిరీష, సాధన, మౌనిక, రాజమణి, షమీం సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.

'ఎంజీఎంలో సౌకర్యాలు మెరుగుపర్చండి'

వరంగల్ మెడికల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఎంజీఎం ఆస్పత్రిలో సౌకర్యాలు మెరుగుపర్చాలని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు సోమవారం సూపరింటెండెంట్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శేషు మాట్లాడుతూ.. డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, ల్యాబ్ సౌకర్యాలు, టెక్నీషియన్లు, మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎంజీఎం ఆస్పత్రిపై కలెక్టర్, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించాలని కోరారు.

ఇంటర్నేషనల్ సెమినార్‌లో ప్రదీప్‌రావు



సెమినార్‌లో పాల్గొన్న అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ప్రదీప్‌రావు

పోచమ్మమైదాన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): దేశ రాజధాని న్యూఢిల్లీలో కేంద్ర సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ అర్బన్ కో ఆపరేటివ్ క్రెడి ట్ సెక్టార్ కోఆపరేటివ్ కుంబ్-2025కి వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సోమవారం హాజరయ్యారు. కేంద్ర హోమ్, సహకారశాఖ మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరై పథకాల అమలు, భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘ ప్రసంగం చేశారు. దేశ వ్యాప్తంగా వినియోగదారులకు నమ్మకమైన, సురక్షిత సేవలను అందించడంలో ముందున్న వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుతో పాటు పలు సహకార బ్యాంకుల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న కోఆపరేటివ్ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో సత్తాచాటిన క్రీడాకారులు



విజేతలతో అసోసియేషన్ బాధ్యులు

వరంగల్ స్పోర్ట్స్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో ఓరుగల్లు జిల్లాకు చెందిన క్రీడాకారులు పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభతో స్వర్ణ, రజత పతకాలను కొల్లగొట్టి జిల్లా కీర్తి, ప్రతిష్టలను చాటారు. ఇటీవల రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 41వ రాష్ట్ర స్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో ఓరుగల్లుకు చెందిన పలువురు క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి స్వర్ణ, రజత పతకాలను సాధించారు. అండర్-73 కేజీల బరువు విభాగంలో స్నేహ అత్యుత్తమ ప్రతిభతో మెరిసి ప్రథమ స్థానంతో పసిడి పతకాన్ని సాధించి డిసెంబరు 2వ వారంలో హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు ఎస్ఎంఏ తైక్వాండో అకాడమీ చీఫ్ కోచ్ ఎల్లావుల గౌతమ్‌యాదవ్ తెలిపారు. అదే విధంగా అండర్-87కేజీల విభాగంలో శ్రీయాంశ్ రజత పతకం, అండర్-80కేజీల విభాగంలో పి. తరుణ్ రజత పతకం,అండర్-58కేజీల విభాగంలో రిషిత రజత పతకం సాధించినట్లు గౌతమ్‌యాదవ్ వెల్లడించారు.

ఈ మేరకు స్వర్ణ, రజత పతకాలు సాధించిన ఓరుగల్లు తైక్వాండో క్రీడా దిగ్గజాలను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సతీష్‌గౌడ్, ప్రవీణ్‌కుమార్ లతో పాటు జిల్లా లోని సీనియర్ తైక్వాండో క్రీడాకారులు అభినందించారు.

కేడీసీలో ఘనంగా అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవం

వరంగల్ ఎడ్యుకేషన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ (కేడీసీ)లో అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుర్రపు శ్రీనివాస్ మాట్లాడారు. లూకాపాసియోలి జంట పద్దు విధానాన్ని రూపొందించి నవంబరు 10న మొట్ట మొదటిగా ప్రచురించడంతో ఈ రోజును అంతర్జాతీయ అకౌంటింగ్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారన్నారు. విద్యార్థులు సాంప్రదాయ అకౌంటింగ్ పద్ధతులనే కాకుండా ఆధునిక అకౌంటింగ్ పద్ధతులను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ హెడ్ రాజశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ రజనీలత, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీనాథ్, అధ్యాపకులు చిన్న, యాకూబ్, అనిల్ కుమార్, శ్రీనివాస్, రవికుమార్, శ్రీను, నవీన్, సునీత, వినయ్‌కుమార్, బాలచందర్, మాధవ్‌శంకర్, బంగారం తదితరుల పాల్గొన్నారు.

పదోన్నతుల ప్రక్రియకు శ్రీకారం

సీనియార్టీ లిస్టు ప్రకటించిన అధికారులు

కేయూ క్యాంపస్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : కేయూలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ల ప్రమోషన్ల ప్రక్రియకు వర్సిటీ ఉన్నతాధికారులు సోమవారం శ్రీకారం చుట్టారు. కొన్నేళ్లుగా ఏఆర్‌ల ప్రమోషన్లు చేపట్టకపోవడంతో సూపరింటెండెంట్ స్థాయి ఉద్యోగులు పడుతున్న ఇబ్బందులను సోమవారం ఆంధ్రజ్యోతి మీనిలో 'కేయూ ఏఆర్‌ల ప్రమోషన్లలో మీనమేషాలు' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో వర్సిటీ ఉన్నతాధికారులు ఏఆర్‌ల ప్రమోషన్ల లిస్టును ప్రకటించారు. వారం రోజుల్లో అభ్యంతరాలను స్వీకరించి షెడ్యూల్ ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈసందర్భంగా ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

మహిళా సంఘాల భూమిని కాపాడాలి

హనుమకొండ కలెక్టరేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : హసన్‌పర్తి మండలం మునిపల్లి గ్రామంలోని డ్వాక్రా సంఘాల 18 గ్రూపులకు చెందిన ప్రభుత్వ భూమిని నద్దునూరి నాగరాజు అనే వ్యక్తి అన్యాక్రాంతం చేస్తున్నాడని, మహిళా సంఘాలకు కేటాయించిన భూమిని కాపాడాలని మునిపల్లికి చెందిన శ్రీ మహాలక్ష్మీ గ్రామ ఐక్య సంఘం సభ్యులు సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. గత 20 సంవత్సరాల నుంచి ఈ భూమిని సాగు చేసుకుంటున్నామని, అప్పటి నుండి పట్టా చేయాలని కోరుతున్నా చేయడం లేదని, ఇప్పటికైనా ఈ భూమిని తమపేరు మీద పట్టా చేసి అన్యాక్రాంతం కాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఈర్ల కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఈర్ల కుమార్

పోచమ్మమైదాన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని దళితక్రైస్తవ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఈర్ల కుమార్ అన్నారు. వరంగల్ పోచమ్మమైదాన్‌లోని కెమిస్ట్, డ్రగిస్ట్‌భవన్‌లో సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం దళిత క్రైస్తవ నగారా మోగిద్దాం.. అనే పాటల సీడీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, దైవ సహాయకులు కాకిలేటి అబ్రహం, సుక్క రాజు, ఇసంపెల్లి అబ్రహం, ఎర్ర ఎలీయా, కనకం కర్ణాకర్, ప్రభాకర్, సుధాకర్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అందెశ్రీ మృతి సమాజానికి తీరని లోటు

» భారత్ బచావో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వెంగళ్‌రెడ్డి

» నగరంలో నివాళి అర్పించిన నాయకులు



అంబేద్కర్ సెంటర్‌లో అందెశ్రీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అరసం నాయకులు

వడ్డెపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రజా కవి, తెలంగాణ ఉద్యమ గొంతుక, ప్రముఖ గేయ రచయిత డాక్టర్ అందెశ్రీ ఆకస్మిక మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని భారత్ బచావో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎం. వెంగళ్ రెడ్డి, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర నేత డాక్టర్ మార్క శంకర్‌నారాయణ అన్నారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అందెశ్రీ సంతాప సభను సోమవారం నిర్వహించారు. అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా నాయకులు బూర భిక్షపతి, పల్లేరు వీరస్వామి, డాక్టర్ సంజీవయ్య, ఎండి రాజ్‌మహ్మద్, ఉదయ్‌సింగ్, బి. రమాదేవి, కుమారస్వామి, ప్రవీణ్, వెంకట్రాజం, వెంకన్న, గజ్జెల స్వరూప, గోపు సోమయ్య, సుమ తదితరులు పాల్గొన్నారు.

- ప్రజాకవి అందెశ్రీ ఆకస్మిక మృతి తెలంగాణ సమాజం దిగ్భ్రాంతికి గురైందని తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి, కార్పెంటర్స్ అసోసియేషన్ జిల్లా నేతలు అలుగోజు కృష్ణమూర్తి, వీణవంక సదానందచారి పేర్కొన్నారు. హనుమకొండలోని సంఘ కార్యాలయంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- అందెశ్రీ ఆకస్మిక మృతి సాహిత్య లోకానికి తీరని లోటని ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాలయంలో అందెశ్రీ సంతాప సభను మెపా జిల్లా అధ్యక్షుడు పులి రాజేష్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించారు. అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో..

బాలసముద్రం : న్యూ డెమొక్రసీ పార్టీ నాయకులు సోమవారం కాళోజీ సెంటర్‌లో అందెశ్రీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని నివాళులర్పిస్తూ అందెశ్రీ కుటుంబానికి సానుభూతి ప్రకటించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమొక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరా జు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, మహ్మద్‌ఖాన్, కమలాకర్ పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

న్యూశాయంపేట : అందెశ్రీ అకాల మరణం తీరనిలోటని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి అన్నారు. హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయంలో సోమవారం అందెశ్రీ చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మద్దెల ఎల్లేష్, అరసం రాష్ట్ర అధ్యక్షుడు పల్లేరు వీరస్వామి, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టెపాక రవి, అశోక్‌స్టాలిన్, ఏదునూరి వెంకట్రాజం, వేల్పుల సారంగపాణి, గుంటి రాజేందర్, నర్సయ్య, అలువాల రాజు పాల్గొన్నారు.

జైభీం అక్షర నివాళి

వడ్డెపల్లి (ఆంధ్రజ్యోతి): జయజయహే తెలంగాణ గేయ రచయిత డాక్టర్ అందెశ్రీకి జైభీం జిల్లా కన్వీనర్ తాళ్లపెల్లి విజయ్ ఆధ్వర్యంలో హనుమకొండ వడ్డెపల్లిలోని జైభీం కార్యాలయంలో సంతాప సభను సోమవారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ అందెశ్రీ ఆకస్మిక మృతి తెలంగాణ సమాజానికి, సాహిత్య లోకానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో జైభీం జిల్లా నాయకులు ఇల్లందుల బాస్కర్, దుప్పటి కోటి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

కవి, రచయిత అందెశ్రీ మృతి సమాజానికి తీరని లోటని తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ ప్రతినిధి అర్షనపల్లి విద్యాసాగర్‌రావు, జిల్లా నాయకులు ఎండి రహీం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కాకతీయ యూనివర్సిటీలో..

కేయూ క్యాంపస్ : ప్రపంచ వ్యాప్తంగా గొప్పపేరొందిన తెలంగాణ ఆశుకవి డాక్టర్ అందెశ్రీ గొప్పవారని ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రటరీ మంద శ్రీకాంత్ కొనియాడారు. సోమవారం కేయూ మొదటి గేటు వద్ద ఎస్ఎఫ్ఐ నేతృత్వంలో అందెశ్రీ మృతిపట్ల సంతాపం వ్యక్తం చేసి కొవ్వొత్తులతో ఘనంగాఅందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సెక్రటరీ మంద శ్రీకాంత్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో అందెశ్రీ కీలకమన్నారు.తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణను రచించి గొప్పతనాన్ని చాటారని అన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...

దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !

పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.

సంప్రదించగలరు : వరంగల్
Warangal ACO - 9985410955,
Wardhannapet SR - 9030847926
Warangal -2 SR- 9701312297,
Narsampet SR -9703493220, ACM - 9985411664

ఆంధ్రజ్యోతి ★★

ANDHRAJYOTHY 5 గ్రేటర్ వరంగల్

మంగళవారం 11 నవంబరు 2025

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి




- అన్ని కొనుగోలు కేంద్రాలు తెరిచేలా చర్యలు
- 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

6

ముక్కోటి గొంతుకలు శోకతప్తం



జిల్లా కోర్టులో అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



పాటతో పోటెత్తి, ఉద్యమాన్ని ఉర్రూతలూగించిన అందెశ్రీ అస్తమయం

- ఆకస్మిక మరణంతో విషాదంలో తెలంగాణ సాహిత్య లోకం
- పూర్వ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మద్దూరులో జన్మించిన అందెశ్రీ
- తెలంగాణ ఉద్యమంలో ఓరుగల్లుతో మమేకం
- 'ధూం..ధాం..' సభల్లో తనదైన ముద్ర
- గౌరవ డాక్టరేట్‌తో సత్కరించిన కేయూ
- సంతాపం తెలిపిన భిన్నరంగాల ప్రముఖులు

హనుమకొండ/హనుమకొండ కల్చరల్, నవంబర్ 10 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సాహిత్య శిఖరం అందెశ్రీ అనంత తీరాలకు తరలివెళ్లడంతో ఓరుగల్లులో విషాదం నెలకొంది. 'జయ జయహే తెలంగాణ.. జననీ జయకేతనం' అంటూ తెలంగాణను వేనోళ్ల పొగిడిన ప్రజా వాగ్గేయకారుడు కన్నుమూయడంతో అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. రచయితగా, కళాకారుడుగా చెరగని ముద్రవేసిన అందెశ్రీ ఆకస్మిక మరణంతో సాహితీ ప్రపంచం ఒక్కసారి దిగ్భ్రాంతికి లోనైంది. అందెశ్రీ హైదరాబాద్‌లో గుండెపోటుతో మృతిచెందారు. ఆయనకు ముగ్గురు కూతుళ్లు ఒక కుమారుడు ఉన్నారు. అందెశ్రీ అనేది కలంపేరు. ఆయన అసలు పేరు అందె ఎల్లయ్య. 1961 జూలై 18న జన్మించారు. అందెశ్రీకి వరంగల్‌తో విడదీయరాని అనుబంధం ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా) నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఉమ్మడి జిల్లాలో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న అందెశ్రీ తన మాటలు, పాటలతో జనాన్ని ఎంతగానో కదిలించారు. సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని, రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పారు. 'ధూం ధాం' కార్యక్రమ రూపశిల్పిగా తెలంగాణలోని 10 జిల్లాల్లోని ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ఆయన రాసిన 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' పాట ప్రభంజనం సృష్టించింది. పల్లె నీకు వందనాలమ్మో, మాయమై పోతున్నడమ్మో మనిషన్న వాడు, గలగల గజ్జెల బండి, కొమ్మ చెక్కితే బొమ్మరా, జన జాతరలో మన గీతం, యెల్లిపోతున్నావా తల్లి... అందెశ్రీ రాసిన (మిగతా 7వ పేజీలో)

పరేషాన్‌లో పంచాయతీలు

- నిధులు లేక నిర్వీర్యం...రెండేళ్ల నుంచి రాని గ్రాంట్లు
- పాలకవర్గాలు లేనందున నిధులు ఇవ్వని కేంద్రం
- స్టేట్ ఫైనాన్స్ కమిషనూ మొండి చేయి
- జనరల్ ఫండ్స్ వినియోగానికి అడ్డంకులు
- చెక్కులు పాస్‌కాక పంచాయతీ కార్యదర్శుల అవస్థలు
- పంచాయతీ ఎన్నికలపై కొనసాగుతున్న అనిశ్చితి
- గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులు



గ్రామ పంచాయతీ కార్యాలయం

హనుమకొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గ్రామ పంచాయతీలు నిధుల కొరతను తీవ్రంగా ఎదుర్కొంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా కూడా పంచాయతీలకు ఇవ్వడం లేదు. పంచాయతీలకు సకాలంలో ఎన్నికలు జరగక పాలకవర్గాలు లేక పోవడంతో కేంద్ర ప్రభుత్వం కూడా నిధులకు బ్రేక్ వేసింది. పంచాయతీలకు ప్రధాన ఆర్థిక వనరు అయిన పన్నులు కూడా వసూలు కాక ఆదాయం కూడా సమకూరడం లేదు. పంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడంతో పంచాయతీల పరిధిలోని పరిశ్రమలు, గనులు, ఇతర ప్రైవేటు, కార్పొరేట్ సెక్టార్ సంస్థల నుంచిరాయల్టీ రూపంలో రావలసిన డబ్బులు సైతం జమ కావడం లేదు. పాలకవర్గాలు లేక, అడిగేవారు లేక, పట్టించుకునేవారు అంతకన్నా లేక పంచాయతీలు దిక్కులేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. దీనావస్థను ఎదుర్కొంటున్నాయి.

ఉమ్మడి జిల్లాలో 75 మండలాలు, 1708 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 11 మండలాలు, 317, హనుమకొండ జిల్లాలో 12మండలాలు 210 గ్రామ పంచాయతీలు, జనగామ జిల్లాలో 12 మండలాలు, 280 గ్రామ పంచాయతీలు, మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాలు 482 గ్రామ పంచాయతీలు, ములుగు జిల్లాలో 10 మండలాలు, 171గ్రామ పంచాయతీలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాలు 248 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఈ పంచాయతీలు పరిధిలో 28 లక్షల జనాభా ఉంది.

పేరుకుపోతున్న సమస్యలు

పంచాయతీల భారమంతా కార్యదర్శులపైనే పడుతుంది. నిధులు లేకపోవడంతో వారు కూడా పంచాయతీల నిర్వహణ తమ వల్లకాదని చేతులెత్తేస్తున్నారు. ఇంతకాలం చిన్న చిన్న ఖర్చులకు జేబుల్లో నుంచి వెచ్చించిన పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి తిప్పలు పడుతున్నామని వాపోతున్నారు. ఫలితంగా గ్రామ పంచాయతీల్లో సమస్యలు కుప్పలు, తెప్పలుగా పేరుకుపోతున్నాయి. గ్రామాల్లో వీధి దీపాలు వెలగకపోయినా, బోరు పనిచేయకపోయినా, ట్రాక్టర్ల డీజిల్ లేకపోయినా వాటి ఫలితం ప్రజలు అనుభవించక తప్పని పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయి. ఇంత కాలం కార్యదర్శులు సొంతంగా వెచ్చించ్చిన ఖర్చులు తిరిగా రాకపోగా, నగదు చెల్లించకుండా సామాగ్రిని ఇచ్చేందుకు షాపుల నిర్వాహకులు నిరాకరిస్తుండడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోతున్నాయి.

ఆర్థిక సంఘ నిధులకు బ్రేక్

గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం లేదు. గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేనందున నిధులు విడుదల చేయలేమంటూ కేంద్రం చేతులెత్తేసింది. సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలు నిర్వహించి ఉంటే కేంద్రం నిధులు సక్రమంగా విడుదలై ఉండేవి. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి దాదాపు రెండేళ్లు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేకపోయింది. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తేనే 15వ ఆర్థిక సంఘం ద్వారా నిధులను విడుదల చేస్తామని కేంద్రం లంకె పెట్టడంతో ఆ నిధులపై ఆశలు వదులుకోవాల్సి వచ్చింది, మరో వైపు రాష్ట్ర ప్రభుత్వ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ (ఎస్ఎఫ్‌సి) కింద నిధులను విడుదల చేయలేకపోవడంతో గ్రామాల్లో నిధుల కొరత తీవ్ర రూపం దాల్చింది. సొంతంగా గ్రామపంచాయతీలు జమ చేసుకున్న ఫండ్‌ను కూడా (మిగతా 6వ పేజీలో)

విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

టీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునిల్



అంబేద్కర్ విగ్రహం వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తున్న టీఎస్ఎఫ్ నాయకులు

వడ్డెపల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సునిల్ మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడంతో విద్యా వ్యవస్థ కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు, విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన ప్రదర్శనలో టీఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు నాగారం మణితేజ, నాయకులు వంశీ, అనిల్, మణిదీప్, వినయ్, అఖిల్, అబి, భరత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

WANTED

We are Hiring

★ Lab Assitants (Male Only)

★ Wardens (M/F)

Contact : 7799116483

Email : director.tpce@gmail.Com

TALLA PADMAVATHI COLLEGE OF ENGINEERING, AUTONOMOUS

SOMIDI , KAZPET, HANUMAKONDA DIST.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం. తేది: 25-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం.1-8-588,3 వఅంతస్తు,వైష్ణవి హీరో హోండా షోరూమ్ పైన, నక్కలగుట్ట, హన్మకొండ-506001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
CDPRKPJ2505030007	MULUKOJU PRAVEEN	KZIP1PJ2505090008	AJMEERA GANESH	HANDAPJ2505200001	RAVINDER MEKALA
KZIP1PJ2505030005	SHEK SALIMA	CDPRKPJ2502170005	BHAGYALAKSHMI PITTALA	CDPRKPJ2503010021	ORSU SREENU
KZIP1PJ2505050003	KASTHURI KUMAR				

వేలం వేయు తేది: 25-11-2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.2-121,1వ అంతస్తు,పాలకుర్తి రోడ్,జనగాం-506143. తెలంగాణ

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
GHNPRPJ2505030006	VENKATESH PITTALA	PLKTYPJ2502140004	GANESH KONDRA	JNGONPJ2505260005	SRIRAM NAYAK KETHAVATH
PLKTYPJ2502070008	NAVEEN VANGALA	PLKTYPJ2505200009	SRINIVAS GUGULOTHU	PLKTYPJ2505290011	KUMARASWAMY GYARA
PLKTYPJ2502120014	MANJULA BADAVATH	PLKTYPJ2505210005	GOPAL GUGULOTHU		
PLKTYPJ2502120015	MANJULA BADAVATH	PLKTYPJ2502280006	EDULA VENKATAMMA		

వేలం వేయు తేది: 25-11-2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి.నం.3-61,మెయిన్‌రోడ్,భూపాలపల్లి,జయశంకర్ భూపాలపల్లి జిల్లా-506169.

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
BHPLEPJ2502110011	NOMULA RAGHU	BHPLEPJ2505130012	CHALLURI JALENDAR	BHPLEPJ2502220002	YUGENDER GADE
BHPLEPJ2505120005	BOUTHU THIRUPATHI	BHPLEPJ2502180008	RAKESH PONAGANTI		

వేలం వేయు తేది: 25-11-2025 వేలం వేయు చిరునామా: 6-3-88,బోడ్లా మధుసూధన్ రావు హాస్పిటల్ ప్రక్కన, రామమందిర్ రోడ్ దగ్గర ,మహబూబాబాద్-506101.మహబూబాబాద్‌జిల్లా,తెలంగాణ

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MABOBPJ2505150007	BANOTHU JYOTHI	MABOBPJ2505220007	NUNAVATH RAMESH	MABOBPJ2505290003	GUGULOTH BHASKAR

వేలం తేది: 25-11-2025 వేలం చిరునామా:2-23-1,1ST FLOOR, PALLAVI MEDICAL & GENERAL STOERS, MAIN ROAD. MULUGU 506343

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MLUGUPJ2505090007	BATHULA SATISH	MLUGUPJ2502190007	SURAPANENI SAIKUMAR	MLUGUPJ2502220025	AZMEERA SADAR LAL

వేలం తేది: 25-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-1-61 నుండి8-1-65 వరకు, గ్రౌండ్ ఫ్లోర్,జననీ కాంప్లెక్స్,హైదరాబాద్ రోడ్,సిద్దిపేట,సిద్దిపేటజిల్లా .502103

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
CHRILPJ2505020019	MADDIKUNTA KARUNAKAR	CHRILPJ2502060005	PURMA RAMREDDY	CHRILPJ2505260006	RAJU CHIKKUDU
		CHRILPJ2505260005	RAJU CHIKKUDU		

వేలం తేది: 25-11-2025 వేలం చిరునామా:శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నం. 1-4-249, మొదటి అంతస్తు,కూడా రోడ్,కొత్త బస్టాండ్ దగ్గర,సూర్యపేట,సూర్యపేట జిల్లా -508213 .

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
TRMLGIP2408100002	NANUBOTHU MALLESH	TRMLGPJ2502210005	GODUGU ANJANEYULU	TRMLGPJ2502240003	GURGULA LINGAIAH
TRMLGPJ2502210007	BALAJI SAKROO SAPAVAT	TRMLGPJ2502220004	MUTTINENI VIJAY	TRMLGPJ2505260009	KAMLI BHUKYA

వేలం వేయు తేది: 25-11-2025 వేలం వేయు చిరునామా: 11-25-79 & 80 ,మొదటి అంతస్తు, MG రోడ్,వరంగల్,వరంగల్‌జిల్లా తెలంగాణ

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
WARN2PJ2505060001	SHEELAM SHIVAKRISHNA	WRNPTPJ2505210009	RAMAVARAPU SANJEEVA	WRNPTPJ2505270004	YAKAIAH CHEDUPAKA
WRNPTPJ2505090001	KANJARLA HARIKA	WRNG4PJ2505210001	MUNJALA MADHUSHANKAR	WRNPTPJ2505310003	MOHAMMAD RAZAK
WARN1PJ2505100002	PATNURI VENKATESHWARLU	WARN1PJ2505210002	KODEM RAMESH BABU	WARN1PJ2503010003	SATHYA NARAYANA GAMPA
WRNPTPJ2505150017	MAHAMMAD AKIN PASHA	WRNPTPJ2505230007	CHOPPARI RANJITH	WRNG4PJ2503030002	MATHENA AKHIL
WRNPTPJ2505200012	KANDIKATLA SHARADHA	WRNPTPJ2505240001	MANDAPURI SRINIVAS	WRNPTPJ2505270002	SULTHAN UMESH
				WRNPTPJ2505280003	RAJU KARINGULA

వేలం వేయు తేది: 25-11-2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి.నం.1-8-301,1వ అంతస్తు,TGSRTC బస్‌స్టాండ్ దగ్గర,హనుమకోండ రోడ్, భువనగిరి,యాదాద్రి భువనగిరి జిల్లా

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
ALERPJ2505030011	KONAPURAM NARENDER	ALERPJ2505130003	REGOTI VENKTESH	ALERPJ2505240010	ANGADI ARAVINDH
ALERPJ2502040001	CHIRA KIRAN	ALERPJ2505170009	SHOBA KANDULA	ALERPJ2505270005	SIVAKUMAR GHANPURAM
ALERPJ2505100005	BHASKAR CHUNCHU	ALERPJ2502210004	KALAKUNTLA SWAMY	ALERPJ2505270009	DYAGALA RAJASHEKAR
ALERPJ2505120013	BANDAPALLY ASHWINI	ALERPJ2505220001	ASHOK PARRE		
ALERPJ2505120008	PARSHA RAMULU PITTALA	ALERPJ2505220006	HEMANTH YERRAVELLI		
		ALERPJ2505230004	SRIKANTH CHOPPARI		

వేలం తేది: 25-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నం. 8-4-1,జోనల్ ఆఫీసు ఎదురుగా,ఎల్ఐసి డివిజనల్ కార్యాలయం సమీపంలో,గణేష్ నగర్, కరీంనగర్.505001

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
HUZRDPJ2505020003	SYED GOREMIYYA	JMKNTPJ2505270002	VENKATESH RAM		

వేలం తేది: 21-11-2025 వేలం చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి నం.6-3-88, బొడామధుసూధన్‌రావు హాస్పిటల్ పక్కన,రామమందిర్ రోడ్ దగ్గర,మహబూబాబాద్-506101,తెలంగాణ

Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name	Loan A/c No.	Customer Name
MARPDPJ2502130014	BANDU VEERANNA	MARPDRE2502170015	NETHAVATH VENKATESH	MARPDPJ2502210005	PRASANTH LANJAPALLI
MARPDRE2502150010	ASODHU SAKKULU	MARPDRE2502210007	BHUKYA GANESH	MARPDPJ2505260006	LAKAVATH JYOTHI

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ ఎం సురేష్ కుమార్ ను** సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటి రోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 11.11.2025 సం/- అధీకృత అధికారి
స్థలం: వరంగల్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ శబరీష్

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ షురూ

- నగరంలో తెల్లవారుజామున ప్రారంభించిన కలెక్టర్
- 20 వరకు ప్రతిరోజూ 800 అభ్యర్థులకు ఫిజికల్ పరీక్షలు

వరంగల్ క్రైం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఆర్మీలో ఉద్యోగాల భర్తీ కోసం హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని కలెక్టర్ స్నేహ శబరీష్ సోమవారం తెల్లవారు జామున 2.30 ప్రాంతంలో సైన్యాధికారుల సమక్షంలో జెండా ఊపి ప్రారంభించారు. సైన్యాధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... రాత పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణలోని 33 జిల్లాల అభ్యర్థులకు ఈ నెల 10 నుంచి 22 వరకు ఫిజికల్, మెడికల్ పరీక్షలు నిర్వహించడానికి జేఎన్ స్టేడియంలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

మొదటి రోజు 794 మంది అభ్యర్థులకు గానూ అదిలాబాద్, వనపర్తి 624 మంది హాజరయ్యార న్నారు. 11న నిజామాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్ నుంచి 800, 12న కుమరం భీం, ఆసీఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్ నగర్, 794, 13న జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, సూర్యాపేట 786, నవంబర్ 14 జోగులాంబ గద్వాల్, యాదాద్రి భువనగిరి, మలుగు, నారాయణపేట, ఖమ్మం 791, నవంబర్ 16న వికారాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, నాగర్ కర్నూల్ 793, 17న నిర్మల్, రాజన్న సిరిసిల్ల 800, 18న మంచిర్యాల, పెద్దపల్లి, హైదరాబాద్ 781, 19న సిద్దిపేట, కరీంనగర్, జనగాం, మహబూబాబాద్ 817, 20న జగిత్యాల, నల్గొండ, వరంగల్, హనుమకొండ 800మంది అభ్యర్థులు హాజరువుతున్నారన్నారు.

అన్ని దశలు పూర్తయిన తర్వాత ఫైనల్ మెరిట్ లిస్టు సిద్ధం చేసి విజేతలకు ఈ మెయిల్ ద్వారా సమాచారం అందజేస్తామన్నారు. అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా మొబైల్ టాయిలెట్లు, తాగు నీరు ఏర్పాటుతో పాటు అత్యవసర వైద్య సేవల కోసం 28 మంది వైద్యులు, 108 పారా మెడికల్ సిబ్బంది షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తారన్నారు.



జీడికల్ సీతారాముల కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు



మంగళసూత్రాన్ని చూపుతున్న వేద పండితులు

పులకించిన జీడికల్

- కార్తీకమాస పునర్వసు నక్షత్రాన ఘనంగా సీతారాముల కల్యాణం
- పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే కడియం
- మార్మోగిన రామనామ స్మరణం
- పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తజనం
- భారీ బందోబస్తు ఏర్పాట్లతో ప్రశాంతంగా ముగిసిన ఘట్టం

7

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు



- ప్రజావాణి కార్యక్రమంలో
- కలెక్టర్లు సత్య శారద, స్నేహశబరీష్

6

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న వరంగల్ కలెక్టర్ సత్యశారద

అంతర్గత రోడ్డుకు మరమ్మతులు

ఖానాపురం, నవంబర్ 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అశోక్‌నగర్ జీపీ పరిధి గోల్యాతండాలో అంతర్గత రోడ్డుకు పూర్తిగా బురదమయంగా మారి రాకపోకలకు అంతరాయం కలుగడంతో సోమవారం జీపీ సిబ్బంది మరమ్మతు పనులను చేపట్టారు. కొద్దిరోజుల కిందట గోల్యాతండా వాసులు ఎంపీడీవో అద్వైతను కలిసి బురదమయంగా మారిన రోడ్డును బాగు చేయాల్సిందిగా కోరారు. దీంతో ఎంపీడీవో రోడ్డును పరిశీలించి స్థానిక పంచాయతీ కార్యదర్శి జనార్దన్ మరమ్మతు పనులు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. ఈ మేరకు మరమ్మతు పనులు చేపట్టి రోడ్డును పునరుద్ధరించారు. గ్రామాల్లో దెబ్బతిన్న అంతర్గత రోడ్లను బాగుచేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా ఎంపీడీవో తెలిపారు.


గోల్యాతండాలో బురదమయంగా మారిన రోడ్డుకు మరమ్మతు పనులు చేపడుతున్న జీపీ సిబ్బంది

మార్కెట్ కళకళ

- నర్సంపేటకు వెల్లువెత్తిన మక్కలు
- డాక్యుమెంట్లు లేవన్న సాకుతో కొనుగోలుకు నిరాకరణ
- వ్యాపారులకు అమ్ముకుంటున్న రైతులు

నర్సంపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : గత రెండు మూడేళ్లుగా అతివృష్టి అనావృష్టి.. చీడపీడల కారణంగా పత్తి, మిర్చి పంటలు దెబ్బ తిని నష్టాల పాలైన రైతులు ఈ ఏడాది మొక్కజొన్న సాగుపై ఆసక్తి చూపారు. జిల్లాలో 79వేల హెక్టార్లలో మొక్కజొన్న పంట సాగు కాగా, నర్సంపేట డివిజన్‌లో నర్సంపేట, నల్లబెల్లి, నెక్కొండ, ఖానాపురం, దుగ్గొండి, చెన్నారావుపేట మండలాలతో పాటు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంతో కలిసి 40 నుంచి 50 వేల ఎకరాలకు పెరిగింది. ఈ మండలాల్లో సాగయ్యే నాణ్యమైన మొక్కజొన్నలకు పొరుగు రాష్ట్రాల్లో మంచి డిమాండ్ పలుకుతుండడంతో ఎక్కువ శాతం మొక్కజొన్న పంటను సాగుచేస్తున్నారు. మొక్కజొన్న పంట రైతుల చేతికి వచ్చింది. జిల్లాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్‌గా గుర్తింపు పొందిన నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో ఎటుచూసినా రైతులు ఆరబోసిన మొక్కజొన్నలు కళకళలాడుతోంది. చేతికందిన మక్కలను మార్కెట్‌కు తెచ్చి, ఆవరణలో ఆరబోసుకొని అమ్మకం కోసం ఎదురు చూస్తున్నారు. ఇటీవల మార్కెట్‌లో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారు. నాణ్యమైన మక్కలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ప్రభుత్వ మద్దతు ధర రూ.2400లతో కొనుగోలు చేస్తున్నారు.

వ్యాపారులే కొనుగోలుదారులు

వ్యవసాయ భూములకు సంబంధించిన డాక్యుమెంట్‌లులేని రైతులకు సంబంధించిన మొక్కజొన్నలను నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కొనుగోలు చేయడం లేదు. దీంతో మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్తగూడ ఏజెన్సీ మండలం కావడంతో చాలా మందికి భూములకు సంబంధించిన డాక్యుమెంట్లులేని కారణంగా కొనుగోలు చేయడంలేదని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు తెలిపారు. దీంతో గత్యంతరం లేక మార్కెట్‌లో వ్యాపారులకు కొత్తగూడ రైతులు మద్దతు ధర రూ.2400 కంటే రూ.200 నుంచి రూ.400 తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. దీంతో తమకు గిట్టుబాటు కావడం లేదని వారు వాపోతున్నారు. కొత్తగూడ మండలంలోని రైతుల మొక్కజొన్నలను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.


మార్కెట్‌లో కవర్‌షెడ్డు ముందు ఆవరణలో రైతులు ఆరబోసిన మక్కలు

గిరిజన తండాల్లో పీఎం-జుగా స్కీం వెలుగులు

పర్వతగిరి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గిరిజన తండాల్లో వెలుగులు నింపే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రధాన మంత్రి జన జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ యోజన (పీఎం-జుగా) పర్వతగిరి మడంలంలోని గిరిజన తండాల్లో పనులు ప్రారంభమయ్యాయి. ఈ పథకం ద్వారా దేశంలోని సగం గిరిజన తండాల్లో విద్యుత్ వెలుగు నింపే విధంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు చెపుతున్నారు. కరెంటు లైన్లను ఏర్పాటు చేస్తూ గిరిజన ప్రతి కుటుంబానికి ప్రతి ఇంటికి ఉచితంగా కరెంటు మీటర్ అందిస్తున్నారు. ఈ స్కీం కింద ప్రతి కుటుంబానికి లబ్ధి జరుగనుంది. సర్వీస్ వైరు, కరెంటు బోర్డు, బల్బు ఇస్తున్నట్లు వివరించారు.

108 వాహనం తనిఖీ

పర్వతగిరి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో 108 వాహనాన్ని సోమవారం వరంగల్ ఈఎంఈ భరత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్సులో పరికరాలను రిజిస్టర్లను పరిశీలించి సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తంచేశారు. సీజనల్ వ్యాధుల పట్ల సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలు సకాలంలో సేవలు అందించేలా చూడాలని, 108 సేవలు అందరికీ అందాలన్నారు. ఈ కార్యక్రమంలో పైలట్ రమేష్, ఈఎంటీ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా డీఎఫ్‌వోను కలిసి ముదిరాజ్‌లు

రాయపర్తి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ముదిరాజు సంఘం నాయకులు సోమవారం జిల్లా మత్స్యశాఖ అధికారి పిల్లి శ్రీపతిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల మత్స్యశాఖ అధ్యక్షుడు పిల్లి కొమురయ్య,ప్రధాన కార్యదర్శి చెవు యాకయ్య, ఉపసర్పంచ్ పూజారి సంతోష్, పూస ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థులు


కల్లెడలో విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ జనార్ధన్

పర్వతగిరి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కల్లెడ ఆర్డీఎఫ్ ఆర్చరీ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైనట్లుగా ప్రిన్సిపాల్ జనార్ధన్ తెలిపారు. సోమవారం విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9 హైదరాబాద్‌లోని టెల్లపూర్‌లో జరిగిన రాష్ట్ర అర్చరీ మీట్‌లో ఇండియన్ రౌండ్ విభాగంలో బి.వినయ్ రెండో స్థానం, పి.వినయ్ మూడోస్థానం సాధించగా, బాలికల విభాగంలో బి.మానస మొదటి స్థానం దక్కించుకున్నట్లు తెలిపారు. కాంపౌండ్ విభాగం బాలికల నుంచి ఎల్ దేవీలాల్ రెండో స్థానంలో నిలిచిందన్నారు. ఈ విద్యార్థులు అరుణాచలల్ ప్రదేశ్‌లో జరిగే సబ్ జూనియర్‌నేషనల్స్ ఎంపికైనట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్, కోచ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలి

వర్ధన్నపేట రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను వినియోగించుకోవాలని పాఠశాల హెచ్‌ఎం శైలజ సూచించారు. సోమవారం మండలంలోని ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు సోమవరపు యుగేందర్ విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణకు కావాల్సిన స్టడీ మెటీరియల్స్, టీ షర్ట్స్, ఎగ్జామినేషన్ ఫీజును అందించారు. క్రీడా విద్యార్థులకు సైతం క్యాప్స్, గైడ్స్, పెన్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐ పరిజ్ఞానం చాలా ముఖ్యమని, వాటిని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీ జలగం రఘువీర్, ఉపాధ్యాయులు భూక్యా హరిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి

గీసుగొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని వాటి సాకారం కొరకు క్రమ శిక్షణతో చదివితే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని సీఐ విశ్వేశ్వర్ అన్నారు. మండలంలోని వంచనగిరిలో గల కస్తూర్బా బాలికా విద్యాలయంలో సైబర్ నేరాలు నివారణపై విద్యార్థులకు సోమవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్‌లకు అడిక్ట్ కాకూడదన్నారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండటమే కాకుండా తల్లిదండ్రులను కూడా అప్రమత్తం చేయాలన్నారు. రకరకాలైన సైబర్ నేరాలు జరుగుతున్న తీరును ఆయన ఉదహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, శోభ, మంజుల, రజిని, తిరుమల, దీపిక, సౌమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూర్బా గురుకులానికి ఫ్యాన్‌లు బహూకరణ


చెన్నారావుపేట కేజీబీవీకి బహూకరించిన ఫ్యాన్‌లు

చెన్నారావుపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల గురుకులానికి రూరల్ స్కూల్ ఎంపవర్మెంట్ సంస్థ తెలుగు సొసైటీ ఆఫ్ అమెరికా కేశవరాజు సోమవారం 50 ఫ్యాన్‌లు బహూకరించారు. ఎంఈవో బైరి సరళ మాట్లాడుతూ రూ. లక్షా 15 వేల విలువ గల సీలింగ్ ఫ్యాన్లు బహూకరించడం గ్రామీణ ప్రాంత విద్యారంగాన్ని అభివృద్ధి చేయడమేనన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయుడు పుల్లూరి జగన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అందెశ్రీ మృతి కళారంగానికి తీరని లోటు

నర్సంపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ కవి, రచయిత, జయజయహే తెలంగాణ ఉద్యమ గీత రచయిత అందెశ్రీ మృతిపట్ల తెలంగాణ జన సమితి నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం అందెశ్రీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు షేక్ జావిద్ మాట్లాగుతూ తెలంగాణరాష్ట్ర సాధన కోసం నాడు కొనసాగిన సాంస్కృతిక ఉద్యమంలో కవిగా తాను పాడిన పాటలతో కీలకపా త్ర పోషించిన అందెశ్రీ మరణం కళారంగానికి తీరనిలోటని అన్నారు. అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణగీతం రా ష్ట్ర గీతంగా ప్రభుత్వం ఎంపిక చేయడం అందెశ్రీ గొప్పదనానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు గుంటి రాంచందర్, బొనగాని రవీందర్, సోల్తి సాయికుమార్, మహ్మద్ సంధాని తదితరులు పాల్గొని అందెశ్రీ మృతికి సంతాపం వ్యక్తంచేశారు. కవి, రచయిత, వాగ్గేయకారుడు అందెశ్రీ మరణం కళారంగానికి తీరనిలోటని తెలంగాణ సాంస్కృతిక సారథి టీమ్‌లీడర్ నెల్లుట్ల సుమన్ అన్నారు. పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద అందెశ్రీ చిత్ర పటానికి తెలంగాణ సాంస్కృ తిక సారథికళాకారులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తాళ్ల సునీల్, యోచన, బాబు, రాజేందర్, రవీందర్ పాల్గొన్నారు.


అందెశ్రీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీజేఎస్ నాయకులు

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- వైద్యుల గైర్హాజరుపై విచారణ

వర్ధన్నపేట, నవంబర్ 10 (ఆంధ్రజ్యోతి) : విధుల పట్ల ఎవ్వరు నిర్లక్ష్యం వహించినా నిబంధనల మేరకు కఠిన చర్యలు తప్పవని వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్, మునిసిపల్ కమిషనర్ సమ్మయ్యలు అన్నారు. వర్ధన్నపేట ప్రభుత్వఆసుపత్రిని ఇటీవల జిల్లా కలెక్టర్ సత్యశారద ఆకస్మిక తనిఖీ సందర్భంలో కొందరు వైద్యులు విధులకు హాజరుకాలేదు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ వైద్యుల గైర్హాజరు, సమయ పాలనపై విచారణ జరిపి నివేదికలు అందజేయాలని తహసీల్దార్ విజయ్ సాగర్, మునిసిపల్ కమిషనర్ సమ్మయ్యలను ఆదేశించారు. కాగా, వారు సోమవారం ఆసుపత్రికి చేరుకొని వైద్యులు గైర్హాజరు, సమయ పాలనపై విచారణ చేపట్టారు. వైద్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వ్యక్తిగతంగా విచారణ చేశారు. ఈ సందర్భంగా విచారణ అధికారులు విజయ్‌సాగర్, సమయ్యలు మాట్లాడుతూ వైద్య వృత్తి పవిత్రమైనదని వైద్యులు ప్రభుత్వ ఆదేశాల మేరకు పేదలకు నాణ్యమైన వైద్యం అందించి తమ వృత్తికి న్యాయం చేకూర్చాలని సూచించారు. విధుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే నిబంధనల మేరకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రి సూపరిం టెండెంట్ వైద్యులపై నిరంతరం పర్యావేక్షణ చేస్తూ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. వైద్యుల పై విచారణ చేపట్టేందుకు అధికారులు వస్తున్నారని తెలుసుకొని ఎన్నడూలేని విధంగా వైద్యులు పూర్తి స్థాయిలో హాజరయ్యారని కిందిస్థాయి సిబ్బంది చేవులు కోరుకుంటున్నారు. ఆసుపత్రి ఆవరణం అంత వైద్యుల కార్లతో నిండిపోవడంతో పండగ వాతావరణం ఏర్పడింది.

విద్యుత్ తీగలకు అల్లుకొని ఉన్న చెట్టును తొలగించిన అధికారులు

- ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చెన్నారావుపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కట్టయ్య పల్లిలో విద్యుత్ తీగలకు వేపచెట్టు అల్లుకోవడంతో ప్రమాదం పొంచి ఉందనే కథనం ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైంది. కాగా, సోమవారం విద్యుత్ ఏఈ జోగానంద్ ఆదేశాల మేరకు సిబ్బంది వేప చెట్టును తొలగించారు. దీంతో వేప చెట్టును తొలగించడం పట్ల కాలనీవాసులు ఆనందం వ్యక్తపరిచారు.


వేపచెట్టును తొలగిస్తున్న అధికారులు

జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షుడిగా మల్లయ్య



గీసుగొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) జిల్లా అధ్యక్షుడిగా గంగదేవిపల్లి గ్రామానికి చెందిన చల్లా మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు చల్లా మల్లయ్యకు నియామక పత్రాన్ని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ సోమవారం అంద చేశారు. కాగా, తనకు పదవి రావడానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు మల్లయ్య కృతజ్ఞతలు తెలిపారు. గొర్రెల, మేకల పెంపకం దారుల సమస్యల పరిష్కారానికి శాయశక్తుల కృషిచేస్తానని ఆయన చెప్పారు.

జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శిగా మధుకర్



చెన్నారావుపేట, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పరికి మధుకర్ గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) జిల్లా కార్యదర్శిగా ఎంపికయ్యారు. నర్సంపేట పట్టణంలో ఆదివారం నిర్వహించి జిల్లా మూడో సభలో పరికి మధుకర్‌ను ఎంపిక చేస్తు న్నట్లు రాష్ట్ర కార్యదర్శి ఉడుత రవీందర్ ప్రకటించినట్లు మధుకర్ సోమవారం వెల్లడించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ గొర్రెల మేకల కాపలదారుల సమస్యలపై నిరంతరం పని చేస్తానన్నారు.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా దేవేందర్



నెక్కొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నెక్కొండ మండల సీఐటీయు మండల కన్వీనర్‌గా బానోతు దేవేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర నాయకులు చాగంటి వెంకటయ్య తెలిపారు. కమిటీ సభ్యులుగా పి.విజయ, వి.లలిత, ఎం. శ్రీనివాస్, సీహెచ్.వీరస్వామి, ఈదునూరి సాయిలును ఎన్నుకున్నట్లు తెలిపారు.

మూలమలుపు వద్ద ముళ్లపొదల తొలగింపు

గీసుగొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై మచ్చాపూర్ శివారు అపెక్స్ కళాశాల సమీపంలోని మూలమలుపు వద్ద పలు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. కాగా, ఈ ఆదివారం రాత్రి మూలమలుపు వద్ద కారు అదుపు తప్పి చెట్టును ఢీకొంది. దీంతో అందులోని సంగెం మండలం బొల్లికుంట గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలోని 7గురికి తీవ్రగాయాలయ్యాయి. మూలమలుపు వద్ద చెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకంపోవడం, మూలమలుపు ఎక్కువగా ఉండటం వల్ల ఇక్కడ పలు సార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత కొద్దినెలల కిందట ఇక్కడ జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి. కాగా, ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రాంతాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు, ఆర్టీపీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రడం భరత్ సామాజిక బాధ్యతతో స్పందించారు. రోడ్డుకు ఇరువైపుల కిలోమీటర్ మేర ఉన్న తుప్పలను, పిచ్చిచెట్లను స్వంతఖర్చులతో తీసివేయించారు. దీంతో రోడ్డు విశాలంగా కనిపిస్తుండటంతో భరత్ సేవా దృక్పథాన్ని స్థానికులు, ప్రయాణికులు అభినందించారు.


భరత్ ఆధ్వర్యంలో మూలమలుపు వద్ద తొలగిస్తున్న ముళ్లపొదలు

కాంగ్రెస్‌లో చేరికలు


పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బోల్లోనిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోయిని రాము, రుద్రారపు రవి, బండి ప్రభాకర్, గంట రాజు, బోల్ల బిక్షపతి, పోలుదాసరి రమేష్ తదితరులు 13 మంది సోమవారం నర్సంపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే పార్టీ కండువను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు బత్తిని మహేష్, డాగ్యల కృష్ణ, పురుషోత్తంసురేష్, సిద్ధ సంతోష్, పోలుదాసరి రాము, తిప్పని లింగమూర్తి, మోత్కూరి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

దుగ్గొండి నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని అడవిరంగాపురంలో పుప్పాల నరేశ్ అనారోగ్యానికి గురయ్యాడు. కాగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 1లక్ష మంజూరి కాగా, సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం సహాయనిధి రోగ బాధితులకు ఆర్థిక సాయంగా అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏరువ నరేందర్, అవుల రాకేష్, గంజి నగేష్, సూరం దయాసాగర్, పుప్పాల ఎల్లయ్య, ఆరెల్లి నాగరాజు, తిరుపతి, బుర్రిస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులైనవారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

ఖానాపురం, నవంబర్ 10 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారందరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని నర్సంపేట ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు అన్నారు. ఈ మేరకు సోమవారం నాజీతండాలో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకోసం పనిచేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఎదుగుతున్నదని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమానికి ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ముస్తఫా, బాలు, పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు ఉపయోగపడేది కరాటే విద్య


కరాటేలో పతకాలను సాధించిన విద్యార్థులు

నెక్కొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : బాలికల ఆత్మరక్షణకు కరాటే విద్య ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.శ్రీదేవి, విద్యోదయ పాఠశాల ప్రిన్సిపాల్ చల్లా నాగార్జున్‌రెడ్డి అన్నారు. ఇటీవల వరంగల్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే చాంపీయన్ షిప్ -2025 లో ప్రతిభను కనబర్చి గోల్డ్ , సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో అభినందించారు. టీజీఆర్ఎస్ విద్యార్థులు జి.రాజేశ్వరీ, వి.శ్రీజ, కె.నేహ, కె.వైష్ణవి, శ్రీలక్ష్మి, విద్యోదయ హై స్కూల్ విద్యార్థులు ఎన్.రచన, బి.లాస్య, డి.నవ్య, జి.శాన్వి, బి.అక్షిత, బి.దివ్య, బి.రేష్మలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

నెక్కొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : రైతులు పండించిన పంటలను విక్రయించేందుకు అదనపు రవాణా ఖర్చులను తగ్గించడంతో పాటు తూకాల్లో మోసాలను అరికట్టడానికి ప్రభుత్వం ఐకేపీ, సొసైటీల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని టీపీసీసీ మెంబర్ సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గొట్లకొండలో ఐకేపీ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలను కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, శ్రీనిధి రాష్ట్ర కమిటీ చైర్మన్ గుండబోయిన రజిత, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణ అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట ఏజీపీ బండి శివకుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, నాయకులు రావుల మహిపాల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రమేశ్, మహిళ సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.


నెక్కొండ మండలం గొట్లకొండలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న టీపీసీసీ మెంబర్ రంజిత్‌రెడ్డి

- రాయపర్తి (ఆంధ్రజ్యోతి) : మండలంలోనిని గన్నారం, రాయపర్తిలో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కేంద్రాలను వినియోగించుకుని, మద్దతు ధర పొందాలన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని గుర్తుచేశారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జాటోతు హమ్యానాయక్, ఈదులకంటి రవీందర్‌రెడ్డి, బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, ఉస్మాన్, గోవర్ధన్ రెడ్డి, వనజారాణి పాల్గొన్నారు.
- నల్లబెల్లి (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగరాజుపల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు వరి ధాన్యంలో తాలు లేకుండా చూసుకోవాలన్నారు. మద్దతు ధరతో పాటు బోనస్ కూడా ఇస్తామన్నారు. రైతుల ధాన్యానికి ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగకుండా కొనుగోలు కేంద్రం పని చేస్తుందన్నారు. రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునే సమస్యే లేదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభానివాస్, నాయకులు చిట్యాల తిరుపతిరెడ్డి, వైనాల అశోక్, ఏపీఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి సదా మీ సేవలో...
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా !
పత్రికా పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా మాకు ఫోన్ చేసి చెప్పవచ్చును. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా వుంటారు.
సంప్రదించగలరు : వరంగల్
Warangal ACO - 9985410955,
Wardhannapet SR - 9030847926
Warangal -2 SR- 9701312297,
Narsampet SR -9703493220, ACM - 9985411664